KANCHARLA
మనసులోమాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శుక్రవారం 29 మే 2026 పేజీలు : 16

సూళ్లూరుపేట మే 28 (మనసులో మాట) సూళ్లూరుపేట పట్టణంలో రైల్వే శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది. పట్టణంలోని ప్రధాన రైల్వే గేటు వద్ద నిర్మించాల్సిన అండర్ బ్రిడ్జ్ పనులు సంవత్సరాలుగా నిలిచిపోవడంతో వేలాది మంది ప్రయాణికులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

2018-2019 సంవత్సరంలో భారీ అంచనాలతో ప్రారంభించిన రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ఇప్పటివరకు పూర్తి కాకపోవడం ప్రజల్లో తీవ్ర అసహనానికి కారణమవుతుంది. పనులు మొదలుపెట్టి మధ్యలోనే నిలిపివేయడంతో రైల్వే గేటు వద్ద ప్రతిరోజూ భారీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. రైల్వే గేటు మూసివేసిన ప్రతిసారి రెండు వైపులా వందలాది వాహనాలు నిలిచిపోతుండటంతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు గంటలపాటు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

సైతం ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం ఆందోళన కలిగిస్తోంది.
అండర్ బ్రిడ్జ్ నిర్మాణం త్వరగా పూర్తవుతుందని అప్పట్లో అధికారులు హామీలు ఇచ్చినా, సంవత్సరాలు గడుస్తున్నా పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది.
కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తున్నప్పటికీ పనులు ఎందుకు నిలిచిపోయాయో అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
ఈ సమస్యపై పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపార సంఘాలు, సామాజిక సంస్థలు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రయాణికుల సమస్యలను వెంటనే పరిష్కరించి అండర్ బ్రిడ్జ్ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మహానాడులో సత్తా చాటిన
తల్లీ, కొడుకులు

- రాయలసీమలో టాప్ ప్లేస్ లో రాప్తాడు, ధర్మవరం రికార్డు స్థాయిలో
- 2నియోజకవర్గాల కార్యకర్తలు హాజరు
రాష్ట్రంలో రాప్తాడుకు 5వ స్థానం, ధర్మవరంకు 8వ స్థానం
- ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ కృషితో
- అగ్రస్థానంసునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్, సిద్ధార్థ

2లో

నేడు నెల్లూరు జిల్లా కలెక్టర్ రాకతో
సైదాపురం అధికారుల కు గడబిడ

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 28:
సైదాపురం మండలం కొమ్మి పాడు కు శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రానుండటం తో అధికారుల్లోగడబిడమొదలైంది.గురువారం అధికారులు అంతా కొమ్మిపాడు లో అంతా కౌంట్ డౌన్ అంటూ సిద్ధం అయ్యి పోయారు.

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఎన్టీఆర్
2లో

- బడుగు బలహీన వర్గాలు రాజకీయాల్లో రాణిస్తున్నామంటే ఎన్టీఆర్ పుణ్యమే.
- రాష్ట్రవ్యాప్తంగా మొదటి రోజు ఏడు లక్షల మంది మహానాడులో పాల్గొన్నారు
- విపిఆర్, బీద మస్తాన్ రావు, అజీజ్.

2లో

తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మాంబాట్టు అపాచీ కంపెనీలో మహిళా భద్రతపై అవగాహన సదస్సు

- మహిళల భద్రత కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తం: నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు
- అత్యవసర సమయాల్లో పోలీసులను ఆశ్రయించండి: సూళ్ళూరుపేట సీఐ మురళీకృష్ణ
- భారీగా పాల్గొన్న 500 మంది మహిళా ఉద్యోగులు

బోటు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

- మత్స్యకార కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ..

నెల్లూరు జిల్లా,బోగోలు మండలం తాటిచెట్లపాలెం సముద్ర తీరంలో జరిగిన విషాద బోటు ప్రమాదం స్థానికులను కలచివేసింది. బుధవారం తెల్లవారుజామున వేటకు వెళ్లిన మత్స్యకారుల తెప్ప సముద్రంలో బోల్తా పడటంతో అలిచర్ల బంగారుపాలెం గ్రామానికి చెందిన తుపిలి బాలమురళి (55), కోమారి గోవింద్ (44) మృతి చెందారు.

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఎన్టీఆర్

నెల్లూరు జిల్లా బ్యూరో(మనసులో మాట) మే 28:
నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మాజీ శాసనసభ్యులు కొన్ని లక్ష్మీనాయుడు, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కొనియాడారు. పార్టీ స్థాపించిన 9 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎంపీ బీద మస్తాన్ రావు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో పార్టీని స్థాపించి గతంలో ఎవ్వరూ చేయని విధంగా సంక్షేమాన్ని సామాజిక న్యాయాన్ని ఎన్టీఆర్ చేసి చూపించారని అన్నారు. 30 రూపాయల పెన్షన్ పక్కా గృహాలు వంటి ఎన్నో చెరిగిపోని సంక్షేమ కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈరోజు బడుగు బలహీనవర్గాలు రాజకీయాల్లో రాణిస్తున్నామంటే ఎన్టీఆర్ పుణ్యమే అని అన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రోజు ఏడు లక్షల మందికి పైగా హైబ్రిడ్ మహానాడులో పాల్గొన్నారు అని తెలిపారు. ఇదే 7 లక్షల మంది నెల్లూరుకు వచ్చుంటే సుమారు 70 లక్షల లీటర్ల పెట్రోల్/డీజల్ ఖర్చు అయి ఉండేదని, ఇంధనాన్ని పొదుపు చేయాలని ఉద్దేశంతో నెల్లూరు మహానాడు ను రద్దు చేసి హైబ్రిడ్ విధానంలో నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కొండూరు పాలశెట్టి, జెన్నీ రమణయ్య, ఊరందూరు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు నెల్లూరు జిల్లా కలెక్టర్ రాకతో సైదాపురం అధికారుల కు గడబిడ

అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వినూత్నంగా చేపట్టిన "పల్లె వీక్షణ" కార్యక్రమం కొమ్మిపాడు గ్రామపంచాయతీ పరిధిలోజలధార--జలహారతికార్యక్రమంలో భాగంగా అటవీ ప్రాంతం నుంచి రమణయ్య గార్డెన్ వరకు చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను కలెక్టర్ పరిశీలించనున్నారు. అలాగే పీఆర్ సీసీ రోడ్డు పనులు, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను సందర్శించనున్నారు.గ్రామంలో చెత్త సేకరణ, తడి--పొడి వ్యర్థాల వేరు చేసే విధానంపై ఇంటింటికి వెళ్లి ప్రజలతో కలెక్టర్ మాట్లాడనున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అందుతున్న సేవలను సమీక్షించనున్నారు.రైతు సేవా కేంద్రంలో ఛాంపియన్ రైతులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించనున్నారు. రైతులకు పీఎండీఎస్ కిట్ల పంపిణీతో పాటు సహజ వ్యవసాయ వనరుల ప్రదర్శనను పరిశీలించనున్నారు.పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనుండగా, పశు సంవర్ధక రంగంలో ముందున్న రైతులతో కూడా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడనున్నారు.ఈ పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. దీంతో అధికారులు ఎటు వైపు నుండి తమకు ఇబ్బందులు వస్తాయోనని అన్ని శాఖల అధికారుల కు టెన్షన్ వాతావరణం నెలకొంది.ఉపాధి పనుల్లో అవకతవకలు ఏమయినా బయటకు వస్తాయేమోనని ఉపాధి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. తహశీల్దార్ కార్యాలయం లోను అత్యవసర డిజిటల్ సర్టిఫికేట్ లు కీ జాప్యం జరుగుతుండటం ఒక వైపు కొత్తగా పింఛన్ దరఖాస్తు లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చూడాలి జిల్లా కలెక్టర్ ఏ శాఖ పై గట్టి గా మందలింపులు చేస్తారో.

మహానాడులో సత్తా చాటిన తల్లీ, కొడుకులు

ధర్మవరం మే 28 (మనసులో మాట) తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వర్చువల్ మహానాడులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సత్తా చాటారు. ప్రతి క్లస్టర్ పరిధిలో వేలాది మంది కార్యకర్తలు మహానాడుకు హాజరు కావడంతో రాయలసీమలోనే రాప్తాడు, ధర్మవరం నియోజవర్గాలు టాప్ ప్లేస్ లో నిలిచాయి. రెండు రోజుల్లో కలిపి వేల మంది కార్యకర్తలు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలనుంచి మహానాడులో పాల్గొన్నారు. దీంతో రాప్తాడుకు రాష్ట్రంలో 5వ స్థానం దక్కింది. రాయలసీమలో టాప్ ప్లేస్ లో నిలిచింది. రాష్ట్రంలోని 18వందలకు పైగా ఉన్న క్లస్టర్లలో రామగిరి 10వ క్లస్టర్ 7వ స్థానం దక్కించుకోవడం విశేషం. ఇక ధర్మవరం నియోజకవర్గం నుంచి కూడా దాదాపు అదే స్థాయిలో కార్యకర్తలు హాజరయ్యారు.

రెండు రోజుల్లో వేల మంది హాజరుతో 8వ స్థానంలో నిలిచారు. కేంద్ర పార్టీ కార్యాలయంలో జరిగిన మహానాడు వేదికగా ఈవివరాలను మంత్రి పయ్యావుల కేశవ్ చదివి వినిపించారు. ఇలా రెండు నియోజకవర్గాలు అగ్ర స్థానంలో నిలవడంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. దాదాపు పది రోజుల నుంచి మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లు చేశామని.. ప్రతి కార్యకర్త, నాయకుని కష్టం ఇందులో ఉందన్నారు. భవిష్యత్ లో కూడా పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా ఇంత కంటే రెట్టింపు స్థాయిలో మా ప్రతినిధ్యం ఉంటుందని వారు స్పష్టం చేశారు....

సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్, సిద్ధార్థమహానాడు కార్యక్రమం ముగిసిన అనంతరం అనంతపురం నివాసానికి చేరుకున్న పరిటాల సునీతకు పరిటాల శ్రీరామ్ అయన సతీమణి జ్ఞాన, పరిటాల సిద్ధార్థ, చిన్నారులు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర, ఇతర కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...

బోటు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 28: నెల్లూరు జిల్లా,బోగోలు మండలం తాటిచెట్లపాలెం సముద్ర తీరంలో జరిగిన విషాద బోటు ప్రమాదం స్థానికులను కలచివేసింది. బుధవారం తెల్లవారు జామున వేటకు వెళ్లిన మత్స్యకారుల తెప్ప సముద్రంలో బోల్తా పడటంతో అలిచర్ల బంగారుపాలెం గ్రామానికి చెందిన తుపిలి బాలమురళి (55), కోమారి గోవింద్ (44) మృతి చెందారు. వారి మృతదేహాలు పాతపాలెం సమీప తీర ప్రాంతంలో లభ్యమయ్యాయి. మరో ఇద్దరు మత్స్యకారులు పోలిసింగారి గణేష్, పోలిసింగారి రాజా గల్లంతు కాగా, వారి కోసం పోలీసులు, మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ఘటన విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి వెంటనే కావలి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోస్టుమార్టం జరుగుతున్న సమయంలో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

అనంతరం గురువారం అలిచర్ల బంగారుపాలెం మృతుల గ్రామాలకు వెళ్లిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలను పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ సముద్రంలో తెప్ప బోల్తా పడి ఇద్దరు మత్స్యకారులు మృతి చెందడం, మరో ఇద్దరు గల్లంతు కావడం అత్యంత విషాదకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మృతి చెందిన ప్రతి మత్స్యకారుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని ప్రకటించారు.
గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.
బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయం అందిస్తా మని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,టిడిపి నాయకులు, మత్స్యకారులు,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మాంబాట్టు అపాచీ కంపెనీలో మహిళా భద్రతపై అవగాహన సదస్సు

సూళ్లూరుపేట మే 28 (మనసులో మాట)
తడ:మహిళల రక్షణ, భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సమాజంలోనూ, పని ప్రదేశాల్లోనూ మహిళలకు అత్యంత సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు గారి ఆదేశాల మేరకు, తడ మండలం మాంబాట్టు పారిశ్రామిక ప్రాంతంలోని ప్రముఖ 'అపాచీ షూ కంపెనీ' లో మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు హాజరుకాగా, వారితో పాటు సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ మరియు తడ సబ్ ఇన్స్పెక్టర్ కొండప్ప నాయుడు పాల్గొన్నారు.మొదటిగా నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు గారు మాట్లాడుతూ..మహిళల భద్రత కోసం తిరుపతి జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని, ఎస్పీ గారి ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయాన్ని ఏ విధంగా పొందాలో ఆయన వివరించారు. వేధింపులకు గురైనా లేదా భద్రతా పరమైన ఎలాంటి సమస్యలు తలెత్తినా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ధైర్యం

చెప్పారు. చట్టాల పట్ల, మహిళలకు ఉన్న ప్రత్యేక హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం సూళ్ళూరుపేట సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ.. మహిళలు ఎక్కడా అధైర్యపడాల్సిన అవసరం లేదని, రక్షణ కోసం ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. సాంకేతికతను వాడుకుంటూ అత్యవసర సమయాల్లో పోలీసులను ఎలా సంప్రదించాలో వివరించారు. మహిళలు ప్రయాణాల సమయంలో గానీ, రాత్రి వేళల్లో విధులు ముగించుకుని వెళ్లేటప్పుడు గానీ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
ఈ అవగాహన సదస్సులో అపాచీ కంపెనీకి చెందిన సుమారు 500 మంది మహిళా ఉద్యోగులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు అడిగిన పలు సందేహాలను డీఎస్పీ గారు, సీఐ గారు మరియు పోలీస్ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డిని సన్మానించిన వైసీపీ నేతలు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 28 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డిని నాయుడుపేట వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో పలువురు వైసిపి యువ నాయకులు ఘనంగా సన్మానించారు.వైసిపి సీనియర్ నాయకులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ఇటీవలఎవైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో గురువారం పట్టణంలోని తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి నివాసంలో ఆయనను రాయపు శేఖర్ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట వైసీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మైలారి రాజశేఖర్,కమిటీ సభ్యులు సాగర్,కాపులూరు ఏడుకొండలు,దంపెల్ల ప్రసాద్,3 వ వార్డు వైసిపి వైస్ ప్రెసిడెంట్ కమతం బాబు,నాయకులు నారీ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి 50 లక్షల భారీ విరాళం అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్

సూళ్లూరుపేట మే 28(మనసులో మాట)
పార్టీ అంటే ఆయనకు ప్రాణం చంద్రబాబు నాయుడు అంటే అంతకన్నా..అభిమానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు అప్పజెప్పిన ఏ పనినైనా విజయవంతంగా పూర్తి చేయడం ఆయన నైజం ఆయనే ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ ప్రముఖ నేత కొండేపాటి గంగాప్రసాద్.
గత సార్వత్రిక ఎన్నికలలో ఒంటిచేత్తో 4 నియోజకవర్గాలను గెలిపించిన కొండేపాటి గంగాప్రసాద్, పార్టీలో జరిగే ప్రతి కార్యక్రమానికి తన వంతు ఆర్థిక సహకారాన్ని అందజేస్తూ వస్తున్నారు. ఇంతే కాకుండా పార్టీ పరంగా ప్రతి సంవత్సరం నిర్వహించే మహానాడు వేదికపై తన వంతు భారీ విరాళాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పార్టీకి అందజేస్తూ ఉన్నారు. అదే క్రమంలో ప్రస్తుతం జరుగుతున్న మహానాడు సంబరంలో కూడా, గురువారం నాడు తనవంతు బాధ్యతగా 50 లక్షల భారీ విరాళాన్ని పార్టీకి అందించగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికపై కొండేపాటి గంగా ప్రసాద్ పార్టీకి అందించిన విరాళాన్ని సభాముఖంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శాసన సభ్యురాలు గల్లా మాధవి.. పార్టీకి విరాళాలు అందజేసిన దాతలకు ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

స్థాయి 'హైబ్రిడ్ మహానాడు 2026' ఘనంగా ముగింపు

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి 11 ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించిన ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి: మే -28: (మనసులో మాట) తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు వెంకటగిరి నియోజకవర్గంలో నిర్వహించిన 'హైబ్రిడ్ మహానాడు 2026' చివరి రోజు వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాలు (వెంకటగిరి రూరల్, డక్కిలి, బాలాయపల్లి, కలువాయి, రాపూరు, సైదాపురం) మరియు వెంకటగిరి మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఈ ముగింపు సభలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజా ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించిన 11 ముఖ్యమైన నియోజకవర్గ స్థాయి సంయుక్త తీర్మానాల పత్రాన్ని కురుగొండ్ల రామకృష్ణ గారు సభ ముఖంగా చదివి వినిపించారు.

ప్రధాన తీర్మానాలు:

జాతీయ తీర్మానం: తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన యుగపురుషుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) గారికి దేశ అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.

వెంకటగిరి పట్టణ రూపాంతరం:
పోలిశెట్టి గుంట, కుమ్మరిగుంట చెరువుల ఆధునీకరణ, సుందరమైన పార్కుల ఏర్పాటు, రహదారుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ మరియు నూతన రైతు బజార్ల నిర్మాణం

పారిశ్రామికాభివృద్ధి & ఉపాధి:
యువతకు ఉపాధి కల్పించేందుకు 'శ్రీసిటీ' తరహా పారిశ్రామిక కారిడార్‌ను అనుసంధానిస్తూ సమీపంలో నూతన పరిశ్రమల స్థాపన, మీవీజు పార్కుల ఏర్పాటు మరియు వెంకటగిరిలో ఇంజనీరింగ్, పాలిటెక్నికల్ కళాశాలల ఏర్పాటు.
చేనేత రంగ ప్రగతి: వెంకటగిరి చేనేత బ్రాండ్‌కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేలా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (××ను) ద్వారా ఆధునిక కోర్సుల ప్రవేశం.సాగునీరు ఉ ప్రాజెక్టులు: తెలుగుగంగ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల మంజూరు, రాపూరు చెరువును రిజర్వాయర్‌గా అప్‌గ్రేడ్ చేయడం, డక్కిలి మండలంలో జా.నా. కెనాల్ పునరుద్ధరణ మరియు సైదాపురం మండలంలో కాలువల ఆధునీకరణ.భూ హక్కులు ఉ రహదారులు:డక్కిలి మండలంలో రైతులకు ఆన్‌లైన్ 1ది, పాస్ పుస్తకాల పంపిణీ, బాలాయపల్లి మండలంలో అసైన్‌మెంట్ పట్టాల మంజూరు. డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యల పరిష్కారం, గూడూరు-వెంకటగిరి రోడ్డు పునర్నిర్మాణం.
గ్రామీణ పారిశుధ్యం ఉ తాగునీరు: గతంలో విజయవంతమైన చీ= సుజల స్రవంతి మినరల్ వాటర్ కేంద్రాలను తిరిగి ప్రారంభించి ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు అందించడం.
ఆధ్యాత్మిక పర్యాటకం ఉ సంక్షేమం: కొలితోట విష్ణు మూర్తి సమేత చెంచు లక్ష్మి అమ్మవారి ఆలయం, పెంచలకోన పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి ఆలయాల సమగ్ర అభివృద్ధి. పేదలకు గృహ వసతి, అర్హులకు నూతన పింఛన్లు మరియు చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం.పార్టీ బలోపేతం: ప్రతి గ్రామంలో బూత్ స్థాయి కమిటీల బలోపేతం, సోషల్ మీడియా మరియు డిజిటల్ సభ్యత్వ నమోదు ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయాల సాధన దిశగా శ్రేణులు ప్రతిజ్ఞ చేశాయించారు.
మహానాడు ముగింపు వేడుకలలో భాగంగా నియోజకవర్గంలోని సీనియర్ నాయకులను, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను కురుగొండ్ల రామకృష్ణ దుశ్శాలువలు కప్పి, ఘనంగా సత్కరించారు.

చిన్నమండెం 10 వ క్లస్టర్ మహానాడు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి గారి సతీమణి మండిపల్లి హరితమ్మ ....

రాయచోటి మనసులో మాట మే 28 తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాలు రెండు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా 1851 క్లస్టర్లలో ఆన్లైన్ విధానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలోని 10వ క్లస్టర్ పరిధిలో చిన్నమండెం మండల కేంద్రంలోని వైష్ణవి కళ్యాణమండపంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన ఉ క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి మండిపల్లి హరితమ్మ పాల్గొన్నారు...ఈ సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తోంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలి" అని పిలుపునిచ్చారు..
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మహానాడు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడు విజయవంతానికి తమ మద్దతు తెలిపారు...
చిన్నమండెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముగిరెడ్డప్ప, మండల ఉపాధ్యక్షులు మహమ్మద్,.. క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున, గోరంట్ల సొసైటీ చైర్మన్ కోవూరి శివయ్య నాయుడు, చిన్నమండెం గ్రామ అధ్యక్షులు రహంతుల్లా,కేశపురం గ్రామ అధ్యక్షులు స్వర్ణలత, బోనుమల గ్రామ అధ్యక్షులు రమణారెడ్డి,చిన్నమండెం టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి,పొలిమేరపల్లి గ్రామ అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, పొలిమేరి పల్లి గ్రామ అధ్యక్షుల్ ఆంజనేయులు,పడమటి కోన గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు, కలియుబండ గ్రామ అధ్యక్షులు హరి,చిన్నారిసిపల్లిగ్రామ అధ్యక్షులు నరసింహులు, దిగువగొట్టి వీడు గ్రామ అధ్యక్షులు నాగేశ్వర్.. వండాడి గ్రామ అధ్యక్షులు బాబు రెడ్డి,అల్లా బకాస్..సిద్దయ్య నజీర్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

మన్నారు పోలూరులో 16 చక్రాల ట్రాలీ ఇరుక్కుపోవడంతో భారీ ట్రాఫిక్

వెంటనే స్పందించిన ఎస్పీ అజయ్ కుమార్

సూళ్లూరుపేట మే 28 (మనసులో మాట)
సూళ్లూరుపేట నుంచి మన్నారుపోలూరు మీదుగా బుచ్చినాయుకండ్రిగకు వెళ్లే ప్రధాన రహదారిలో భారీ ట్రాఫిక్ అంతరాయం చోటుచేసుకుంది. మన్నారు పోలూరులోని ఆర్ఎంకె హైస్కూల్ పరిసర ప్రాంతంలో 16 చక్రాల భారీ ట్రాలీ వాహనం రోడ్డు ఇరువైపులా సరిగా నిర్మాణం పూర్తికాని డ్రైనేజీ కాలువలో ఇరుక్కుపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.
ఈ ఘటనతో రహదారిపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాల ప్రాంతం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. రోడ్డు పక్కన నిర్మాణం పూర్తికాని డ్రైనేజీ కాలువల కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే సూళ్లూరుపేట ఎస్పీ అజయ్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం జెసిబి సహాయంతో ట్రాలీని బయటకు తీసేందుకు చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను నియంత్రించారు. పోలీసులు వేగంగా స్పందించడంతో కొంతసేపటి తర్వాత వాహనాల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నాయి.
రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

శ్రీకాళహస్తి దేవస్థానం గోశాలలో ఉచిత సేవా కార్యక్రమాలు

శ్రీకాళహస్తి మే 28 (మనసులో మాట) : శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం గోశాలలో ఈషాన్ సేవ శక్తీ చారిటబుల్ ట్రస్ట్, వెల్లూరు సభ్యులు విస్తృత స్థాయిలో ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ట్రస్ట్‌కు చెందిన సుమారు 100 మంది సభ్యులు గోశాల పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా సేవలు అందించారు. ఈ సందర్భంగా గోశాలలోని కాల్వలను శుభ్రపరచడం, గోవులు విడిది చేసే ప్రదేశాలను పరిశుభ్రంగా మార్చడం, పరిసర ప్రాంతాల్లో ఉన్న రాళ్లు, రప్పలను తొలగించడం వంటి పనులు చేపట్టారు. అదేవిధంగా గోశాల చుట్టూ మెస్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి బీకే వెంకటేశులు పాల్గొని సేవా బృందాన్ని అభినందించారు
. అలాగే సానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకట కృష్ణారెడ్డి, గోశాల పర్యవేక్షకులు శ్రీహరి, గుమాస్తా హరికృష్ణతో పాటు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

"బి కొత్తకోటలో మహానాడులో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన సుగవాసి ప్రసాద్ బాబు"

అన్నమ్మయ్య బ్యూరో మనసులో మాట మే 28
తంబళ్లపల్లె నియోజకవర్గం బి కొత్తకోట మహానాడులో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు లి లియుగపురుషుడు, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి సందర్భంగా గురువారం మహానాడు రెండవ రోజు తంబళ్లపల్లె నియోజకవర్గం దీ కొత్తకోట క్లస్టర్-8 రాధ కళ్యాణ మండపంలో ఘనంగా జయంతి వేడుకలు సుభాష్ ప్రసాద్ బాబు తెలిపారు లిఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు గారు, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ , ఎమ్మెల్సీ కళ్యాణ్ , పరిశీలకులు దినేష్ రెడ్డి , టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నాయకులు కలిసి ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ, ఎన్టీఆర్ గారు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు మరియు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

డీఆర్‌వో విజయ్ కుమార్

నెల్లూరు జిల్లా బ్యూరో(మనసులో మాట)మే 28:మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, పలువురు అధికారులు ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.

అనంతరం డిఆర్ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థానం సంపాదించుకున్నారని తెలిపారు. మహిళలకు గౌరవ స్థానం కల్పించడం, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ఎన్టీఆర్ ప్రత్యేకత అని అన్నారు. యువత ఎన్టీఆర్ జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బక్రీద్ మానవత్వం, సేవా భావాన్ని చాటిచెప్పే గొప్ప పండుగ : ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి మే 28 (మనసులో మాట) :
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిరూపమని, కుర్బానీ ద్వారా మానవత్వం, సేవా భావాన్ని చాటిచెప్పే గొప్ప పండుగగా ముస్లింలు జరుపుకుంటారని పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ భాషా, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు కరీం, ఐఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు ఖాదర్, నియోజకవర్గ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సి.ఎస్. మస్తాన్, అస్మత్‌తో పాటు పలువురు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం, మట్కా నిర్వహణ కేసులో వ్యక్తి అరెస్ట్

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 28 (మనసులో మాట) :
తొట్టంబేడు మండలం శివనాథపురం గ్రామంలో పోలీసులు నిర్వహించిన దాడిలో అక్రమ మద్యం రవాణా మరియు మట్కా జూద కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి -- పిచ్చాటూరు రోడ్డులో చోటుచేసుకుంది.
తొట్టంబేడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి. బాలకృష్ణ సమాచారం మేరకు ముందస్తు సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించి తిరుపతికి చెందిన బద్రి పద్మనాభన్ అలియాస్ కుప్పయ్య (47)ను అదుపులోకి తీసుకున్నామన్నారు. విచారణలో అతడు శ్రీకాళహస్తి, తిరుపతి, నగరి, చెన్నైతో పాటు తమిళనాడు ప్రాంతాల్లో "డియర్" పేరుతో మట్కా జూద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుండి మట్కా స్లిప్పులు, రూ.34,360 నగదు, 3 మొబైల్ ఫోన్లు, వివిధ రకాల బ్రాందీ, బీర్ బాటిళ్లు మరియు టీఎన్18బీవై8885 నంబర్ గల సుజుకి బలెనో కారును స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్లలో మట్కా చార్టులు, వాట్సాప్ గ్రూపులు, లావాదేవీల వివరాలు గుర్తించినట్లు తెలిపారు. నిందితుడిపై ఏపీ ఎక్సైజ్ చట్టం, ఏపీ గేమింగ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ బి. బాలకృష్ణ వెల్లడించారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా టీషర్ట్స్ ఆవిష్కరణ...

గూడూరు (మనసులో మాట) మే 28: ఎమ్మెల్యే స్నేహితుల ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుంచి ఎమ్మెల్యే కప్ - 2026 ప్రారంభమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే స్నేహితులు మాట్లాడుతూ శనగా మస్తాన్ (రాజ) సహకారంతో జూనియర్ క్రికెట్ ప్లేయర్స్ అందరికీ టీషర్ట్స్ బహుకరించడం జరిగిందని వాటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే స్టేడియంలో చేసిన అభివృద్ధికి కృతజ్ఞతగా వారి పేరుతో అన్ని రంగాల క్రీడాకారులకు ఆటల పోటీలు నిర్వహించాలని అనుకోవటం జరిగిందని 29వ తేదీ హాకీ టోర్నమెంట్, 30, 31తేదీలలో వాలీబాల్,క్రికెటర్ టీమ్స్ పోటీ పడతాయని అదే విధంగా ఒకటో తారీకు రెండో తారీఖున సీనియర్ క్రికెటర్లకు పోటీలు ఉంటాయని రెండో తేదీ సాయంత్రం ఎమ్మెల్యే ద్వారా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే స్నేహితులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, మస్తాన్, రజనీకాంత్, రవికుమార్, సుమన్ రెడ్డి, లవకుమార్, నారాయణ, విజయ్ కుమార్, సిఐ శేఖర్ బాబు ఎస్సైలు పాల్గొన్నారు.

మహానేత ఎన్టీఆర్ గారికి రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు సువాసి ప్రసాద్ బాబు

అన్నమయ్య బ్యూరో మనసులో మాట మే 28మహానాడు 2వ రోజు తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకలచెరువు క్లస్టర్-2 లోని ఖ+చీ కళ్యాణ మండపంలో నిర్వహించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి 103వ జయంతి వేడుకల్లో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు మరియు అభిమానులతో కలిసి ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన జయంతి వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడు, ప్రజాహిత పాలనకు మార్గదర్శకుడు అయిన అన్న ఎన్టీఆర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా ప్రారంభమైన ముదిగుబ్బ వర్చువల్ మహానాడు !!

పట్టణమంతా రెపరెపలాడిన పసుపు జెండాలు !!

ముదిగుబ్బ మనసులో మాట మే 27: మండలంలో వర్చువల్ మహానాడు అత్యంత ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమ ప్రారంభానికి ముందు బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యకర్తలందరూ జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ బాలాజీ కళ్యాణ మండపం వరకు ర్యాలీగా వెళ్లారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో మహానాడు ను విజయవంతం చేయాల్సిందిగా ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో పసుపు పండుగ మహానాడుకు విచ్చేసే ముఖ్య నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఎటువంటి ఆటంకం కలగకుండా సకల ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ముఖ్యులు పార్టీ సిద్ధాంతాలను మరియు అభివృద్ధిని

ప్రణాళిక బద్ధమైన నియమావళిలను కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే రేపటి మహానాడు కార్యక్రమం దివంగత మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలకు సంబంధించిన కేక్ కటింగ్ తో ప్రారంభిస్తామని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

రాజవొమ్మంగి మండల కేంద్రంలో 'ఆర్ అండ్ బి' డిపార్ట్మెంట్ ఉందా? లేదా?

- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాలలో బినామీ పేర్లతో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు
- రెవెన్యూ, పంచాయతీ అధికారుల పూర్తి సహకారంపై ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్ర ఆగ్రహం

రాజవొమ్మంగి :పబ్లిక్ వార్త, మే 28: పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న అత్యంత విలువైన ఆర్ అండ్ బి స్థలంలో ఏజెన్సీ చట్టాలను, 1/70 చట్టాన్ని పూర్తిగా పాతరేస్తూ కొందరు నాన్-ట్రైబల్స్ బినామీల పేర్లతో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే సంబంధిత శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులే ఈ అక్రమ నిర్మాణాలకు పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తూ మూగప్రేక్షకుల్లా నిలబడటం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ లో ఉన్న నిబంధనలను తుంగలో తొక్కి, బినామీల పేర్లతో పంచాయతీ తీర్మానాలు సైతం ఇప్పించి ఈ కట్టడాన్ని నిర్మింపజేయడం వెనుక పెద్ద ఎత్తున రాజకీయ మరియు అధికారిక అండదండలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. ప్రత్యేక చట్టాలు అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో నాన్-ట్రైబల్స్ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కడుతుంటే, కళ్ళుండి కూడా గుడ్డివారిగా నటిస్తున్న అధికారుల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

?ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి స్థలంలో అక్రమంగా పిల్లర్లు లేపి గోడలు కడుతుంటే సంబంధిత డిపార్ట్మెంట్ నిద్రపోతోందా అని కుంజ శ్రీను నిలదీశారు. తమ శాఖకు చెందిన స్థలాన్ని బహిరంగంగా ఆక్రమిస్తుంటే కనీసం నోటీసులు ఇవ్వడానికి కూడా అధికారులు ఎందుకు భయపడు తున్నారని ప్రశ్నించారు. షెడ్యూల్డ్ ఏరియా (ఏజెన్సీ) పరిధిలో నాన్-ట్రైబల్స్ బినామీల పేర్లతో ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టడా నికి ఏ చట్టం ప్రకారం స్థానిక పంచాయతీ తీర్మానం ఆమోదించిందో సమాధానం చెప్పాలన్నారు. ఈ అక్రమ తీర్మానం వెనుక అధికారుల స్వార్థ ప్రయోజనాలు దాగి ఉన్నాయని ఆరోపించారు. పగలు, రాత్రి తేడా లేకుండా సామగ్రి దింపి ఇక్కడ కన్స్ట్రక్షన్ పనులు శరవేగంగా జరుగుతుంటే, స్థానిక రెవెన్యూ మరియు పంచాయతీ శాఖలు దీనికి పూర్తి మద్దతు ఇవ్వడం వెనుక ఉన్న తెరవెనుక 'మామూళ్ల' ఒప్పందాల లొంగుబాటు నిజం కాదా అని దుయ్యబట్టారు?గిరిజన ప్రాంతాల్లో భూ సంరక్షణ కోసం 1/70 ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ చట్టం ఇంత కఠినంగా అమల్లో ఉంటే, రాజవొమ్మంగిలో ఆ చట్టాలు వర్తించవా అని అధికారులను నిలదీశారు. చట్టాలను ఉల్లంఘించి బినామీల పేర్లతో కట్టడాలు కడుతుంటే ఐటీడీఏ, కలెక్టరేట్ వంటి ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా

ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను బినామీల పరం చేస్తున్న ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, కూల్చివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి, రెవెన్యూ ఆఫీసులను ముట్టడించడమే కాకుండా, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కుంజ శ్రీను హెచ్చరించారు.

ఆదివాసీయులసామూహిక వివాహ మహోత్సవాలు పుణ్యప్రదం

- జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన వట్టిగెడ్డ పట్టాలమ్మ తల్లి ఆలయం
- 168 జంటలకు సామూహిక వివాహాలు చేసిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు వికాస తరంగిణి
- శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యేక పర్యవేక్షణలో సాగిన సామూహిక వివాహవేడుకలు
- ఎమ్మెల్యే శిరీషాదేవి, తెలుగు యువతఅధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ లను ఆశీర్వదించిన పీఠాధి పతులు

రాజవొమ్మంగి:మే 28: పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం లో ఆదివాసీ ప్రాంతాల్లో ఇలాంటి సామూహిక వివాహ మహోత్సవాలు చేయడం సంతోషదాయకమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ పట్టాలమ్మ తల్లి ఆలయంలో గురువారం దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఉ వికాస తరంగిణి సంయుక్త నిర్వహణలో ఆదివాసీయుల సామూహిక వివాహ మహోత్సవం వేడుకలను పూజ్యులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మరియు ఇతర సాధుసంతుల ఆశీస్సులతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు పార్టీ శ్రేణులు నిర్వహణ కమిటి వారు సాంప్రదాయ బద్దంగా హారతులతో , పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారిని రాజవొమ్మంగి నుండి కళ్యాణ వేడుకల ప్రాంగణానికి భారీ ఊరేగింపుగా హిందూ సాంప్రదాయం ప్రకారం ఆహ్వానంతో తీసుకువచ్చారు.

ఉదయం;11:15 గంటలకు

168మంది ఆదివాసి వధూవరుల సామూహిక వివాహ మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో ఉచితంగా శాస్త్రోక్తంగా పూజలు చేసి, వేద పండితుల మంత్రోత్చరణలతో ప్రత్యేక ఆశీర్వచనాలతో వివాహ వేడుకలు చేయడం ఆదివాసీ వధూవరుల పూర్వజన్మ సుకృతం అన్నారు. ఇలాంటి మంచి వాతావరణంలో గిరిజన వధూవరులకు వివాహాలు ఉచితంగా చేయడం అందులోనూ ఇంతమంది పీఠాధిపతుల మధ్య చేయడం అత్యంత శుభకర మన్నారు. అలాగే నూతన వధూవరులను సాంప్రదాయ బద్దంగా ఆమె అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సకల శుభాలతో

వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమెకు దానదర్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు వికాస తరంగిణి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పీఠాధిపతులు ఎమ్మెల్యే దంపతులకు వేదా శీర్వచనాలు పలికి దీవించారు. ఆమె దంపతులకు సాంప్రదాయ బద్దంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి, శ్రీ శ్రీ అరుణా నంద స్వామి , బ్రహ్మశ్రీ కడి యాల నవీన్ శర్మ స్వామి, పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి, ఓం శ్రీ విశ్వ బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ స్వామి, శ్రీ శ్రీ శ్రీ శ్రీవిద్యా నృసింహ భారతి స్వామి, నియోజక వర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, నియోజక వర్గ బీసీ విభాగం ఉపాధ్యక్షులు మాకిరెడ్డి లోవరాజు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు ఆదివాసీ వధూవరుల బందు ఘనం తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 30న వాల్మీకిపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ ల సమావేశానికి హాజరు కావాలి

. కెవిపల్లి కన్వీనర్ పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

పీలేరు మనసులో మాట మే 28

ఈ నెల 30వ తేదీ శనివారశీ 3:00 గంటలకు వాల్మీకిపురం శ్రీ షిరిడి సాయిబాబా మందిరం భాగంలోసాయిబాబా కళ్యాణ మండపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల (దీ.ూ.ూ) ముఖ్య సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కెవి పల్లె మండలం బూత్ కన్వీనర్ పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తెలిపారు పీలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, శ్రీ చింతల రామచంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ సమావేశం పేర్కొన్నారు..పీలేరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఏ లు అందరూ హాజరు కావాలి అని , పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై చర్చించే ఈ అత్యంత ప్రాధాన్యత కలిగిన సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని తెలియజేశారు.

కేంద్రం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

... సి.పి.యం.నాయకులు డిమాండ్

గూడూరు (మనసులో మాట) మే 28: కేరళ మాజీ ముఖ్యమంత్రి సి.పి.ఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్.పినరయి విజయన్ పై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జరిగిన ఈడి దాడులు నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం నాడు గూడూరు పట్టణంలోనే పాత బస్టాండ్ ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు సి.పి.ఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడులు చేయించడం రాజకీయ కక్ష సాధింపులో భాగమని దీన్ని సి.పి.ఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలు పోరాటాలకు ఎప్పుడు ప్రజలకు అండగా నిలుస్తుందని వారు హెచ్చరించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా ఈడి ద్వారా పినరయి విజయనివాసాలపై దాడి చేయడానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నుండి తొలగిన వెంటనే నివాసాలపై ఈడి దాడులు చేయడం చాలా దారుణమని, ప్రతిపక్ష నాయకుల పై దాడి చేయడం రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేయడమేనని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ కక్ష రాజకీయాలు మానుకోవాలని వారు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, నాయకులు టి. వెంకటరామిరెడ్డి, బి.వి రమణయ్య, అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, గండికోట మధు, పుట్టా శంకరయ్య,ఎస్టీ.రఫీ బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

చెన్నూరు గ్రామంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

గూడూరు (మనసులో మాట) మే 28: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలో బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు,ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

త్యాగానికి ధన గుణానికి ప్రతీకగా విశ్వవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకు న్నారు. చెన్నూరు గ్రామంలోని ఈద్గా వద్ద భారీ సంఖ్యలో భక్తులు నమాజ్ ఆచరించారు. చిన్నపిల్లలు ఆప్యాయంగా అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకుంటూ దృశ్యాలు ఆకట్టుకున్నాయి తెలుగు రాష్ట్రాల్లో అంబరాన్నాంటిన బక్రీద్ వేడుకలు.

వైష్ణవి స్టడీ సెంటర్ విద్యార్థికి జిల్లా రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికిని అభినందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య బ్యూరో మనసులో మాట మే 28

2026 పాలీసెట్ ఫలితాలలో 120 మార్కులకు గాను 115 మార్కులు సాధించి అన్నమయ్య జిల్లా 2అ౨ ర్యాంక్ పొందిన వైష్ణవి స్టడీ సెంటర్ విద్యార్థి జ. రెడ్డి రూపను రాష్ట్ర రోడ్డు రవాణా,క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ఏపీ యు ఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, టి ఎన్ యు ఎస్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఏపీ యుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గోరింట్ల నాగేంద్రబాబు, రమేష్,ఆంజినేయులు రెడ్డిరూప తండ్రి సుధాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

తనకల్లు మే 28శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం వ్యాప్తంగా పసుపు పండుగ మహానాడు రెండో రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. తనకల్లు మండలం నాయకులు కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హాస్పిటళ్లలో రోగులకు బెడ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. "మరణం లేని మహానేత ఎన్టీఆర్" అంటూ నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు.

అనంతరం పార్టీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన తనకల్లు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి శంకర్ నాయుడు కావిడి ప్రవీణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల్లు జరుగుతున్న మహానాడు కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. అలాగే ప్రతి మండల కేంద్రంలో నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై చర్చలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో తనకల్లు మండలం తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ముస్లిం సోదరులను కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బి. వెంకటరమణ బాబు

రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలో ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఆప్ బాబు..దేవుని ఆజ్ఞ పట్ల విశ్వాసం ఈ పండుగకు మూలాధారాలని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు ఆఫ్ జిల్లా కన్వీనర్ వెంకటరమణ బాబు అన్నారు, ఈరోజు బక్రీద్ సందర్భంగా రాయదుర్గం పట్టణం ఆత్మకూరు స్ట్రీట్ లో ముస్లిం సోదరులకు ఆయన బక్రీద్ పర్వదినాన రాయదుర్గం నియోజకవర్గం ప్రజలందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారిని గుర్తు చేసుకోవడం వంటి విలువలను నేర్పుతోందని, బంధువులకు పొరుగువారికి అవసరమైన వారికి పంచడం వెనక ఉన్న అసలుభావం కూడా ఇదేనని సమాజంలో మనిషి మనిషికి అండగా నిలబడితేనే శాంతి సాధ్యమవుతుందని నిజమైన భక్తి అనేది తోటి మనిషి కన్నీరు తుడిచినప్పు డే పరిపూర్ణమవుతుందని ఈ

పండగ చాటి చెబుతుందని అన్నారు.

మహానాడుతో టీడీపీ శక్తి ప్రదర్శన అన్నగారి ఆశయాల దిశగా ఎన్టీఆర్ జయంతి

కుకునూరు మండలంలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ములిశేట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ బైక్, ట్రాక్టర్ ర్యాలీ చేపట్టగా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు జెండాలతో సందడి చేశారు. గ్రామాల మీదుగా సాగిన ర్యాలీలో కార్యకర్తలు నినాదాలతో ఉత్సాహాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ ఇంచార్జి బోరగం శీనువాసు , పోలవరం అబ్జర్వర్ కోళ్ల నాగేశ్వరావు హాజరయ్యారు. బోరగం శ్రీనివాస్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం కివ్వక గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించి పార్టీ వ్యవస్థాపకుడికి నివాళు లర్పించారు.పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బోరగం శ్రీనువాస్, పోలవరం అబ్జర్వర్ అబ్జర్వర్అబ జర్వర్ కోళ్ల నాగేశ్వరరావు కి పూలతో ఆహ్వానం పలికారు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ములిశేట్టి నాగేశ్వరరావు నివాసం వద్ద బహిరంగ సభ నిర్వహించారు

సభలో నాయకులు పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగిం పులో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా తెలుగుదేశం ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ కార్యదర్శి సుంచు సత్యనారాయణ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, కుకునూరు మాజీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, మాజీ ఎంపీపీ మాచర్ల గంగరాజు, గ్రామ కమిటీ నాయకులు రమణయ్య, రమణ రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు పిచ్చుక హరిబాబు, గ్రామ కమిటీ కార్యదర్శి నరేంద్ర రాజు,, ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు గరటం రమణ,,, ఎస్సీ సెల్ యువ నాయకులు కూరాకుల గోపాల రావు టీడీపీ యువ నాయకులు గుర్రం ఉదయ్, పులి శ్రీను జనసేన మండల అధ్యక్షులు యుగంధర్ యుగంధర్,

ఉపాధ్యక్షులు వెంకన్న బాబు , బిజెపి మండల కార్యదర్శి, మణికంఠ, కోశాదికారి లక్ష్మణ చార్యులు చార్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

764 గ్రామాలకు జల్జీవన్ పథకం కింద ఇంటింటికి కులాయి కలెక్షన్

మంత్రి మంటుపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి మనసులో మాట మే 28

450 కోట్ల రూపాయలతో జల్జీవన్ పథకం కింద 764 గ్రామాలకు ఇంటింటికి కులాయి కలెక్షన్ ఏర్పాటు చేసి త్రాగునీరు సమస్య లేకుండా చూస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మహానాడు కార్యక్రమాలు రెండవ రోజు లక్కిరెడ్డిపల్లి మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ ఆధ్వర్యంలో లోని స్థానిక షేక్ ఫంక్షన్ హాల్ లో ఎన్టీఆర్ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో లక్కిరెడ్డిపల్లి రామాపురం గాలివీడు మండలాలలో గాలికి వదిల ేసారని తెలుగుదేశం ప్రభుత్వ అధికారుదలకు రాగానే మూడు మండలాలకు వెలుగులు ప్రాజెక్టు నుంచి సాగునీరు అందించి రెండు మూడు పంటలు రైతులు పండిస్తున్నారని ఆయన గుర్తు చేశారు హంద్రీనీవా నుంచి వెలుగొల్లు ప్రాజెక్టుకు నీరు అందించి జల్జీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్

వేసి త్రాగునీరు సమస్య లేకుండా చేస్తామని ఆయన అన్నారు అంతే కాకుండా రాబోయే మూడు సంవత్సరాల లో ప్రతి ఇంటిపైన తెలుగుదేశం పార్టీ జెండా ఎగర వెయ్యాలన్నారు స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ జండా మోషణ కార్యకర్తను ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ అధికారాలు కట్టే పెట్టి కూర్చున్న కూర్చోబెడతా మన్నారు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటారని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి పరిశీలకుడు సుబ్రమణ్యం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మణ ప్రసాద్ రెడ్డి అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డి యాదవ్ డిసిసిబి మాజీ డైరెక్టర్ మోడీ రెడ్డి సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎన్ డి షఫినాయక్ లక్కిరెడ్డిపల్లి మద్దిలేవుల సింగల్ ఎండా అధ్యక్షులు దేవేందర్ రెడ్డి లక్ష్మీరాజు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరపు జయరాం నియోజకవర్గ టిడిపి జగన్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి సిద్ధ వెంకటరామిరెడ్డి గంగమ్మ దేవస్థానం చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు పాప య్య సర్పంచులు లక్ష్మీనారాయణ కేశవయ్య టిడిపి కార్యకర్తలు మహిళలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

మంగళగిరి లో జరిగిన 44 వ మహానాడు లో పాల్గొన్న డాక్టర్ పనాబాక లక్ష్మి

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 28: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తున్న 44వ మహానాడు కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహానాడు సమావేశాలలో పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జరుగుతున్న చర్చలను ఆసక్తిగా వీక్షించారు.

తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని డాక్టర్ పనబాక లక్ష్మి సూచించారు. మహానాడు కార్యక్రమం పార్టీకి కొత్త దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫుట్ బాల్ జిల్లా బాలుర జట్టు ఎంపిక

పలమనేరు మే 28 (మనసులో మాట):చిత్తూరు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్వర్యంలో ఫుట్ బాల్ జిల్లా సీనియర్ జూనియర్, సబ్ జూనియర్ బాలుర జట్ల ఎంపికలు నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి తెలిపారు. గురువారం పలమనేరులోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 120 మంది పైగా క్రీడాకారులు ట్రయల్స్ లో పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 65 మంది సీనియర్లు, జూనియర్లు, సబ్ జూనియర్లను ఎంపిక చేసినట్లు అసోసియేషన్ తెలిపింది. వీరికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి విక్రమ్ రాజ్, ఉపాధ్యక్షులు కిషోర్, శ్రీనివాసన్,కోశాధికారి సుబ్రహ్మణ్యం నాయుడు, నవీన్ కుమార్, కిరణ్, రాకేష్,హరీష్, హుజైఫా తదితరులు పాల్గొన్నారు.

నటసార్వభౌముడికి అడుగడుగున నీరాజనం

శ్రీకాళహస్తి మే 28 (మనసులో మాట) : శ్రీకాళహస్తిలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, నట విశ్వసార్వభౌముడు, నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్, బేరివారిమండపం, టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఉదయం నుంచే టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటాలు, పార్టీ జెండాలతో సందడి చేశారు.

అనంతరం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కార్యక్రమానికి హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వపి ాంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ నాయకులు నినాదాలతో ప్రాం గణాన్ని మార్మో గించారు. తరువాత పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కేక్ పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత అని కొనియాడారు. రాజకీయాల్లో విలువలు, సంక్షేమ పాలనకు ఎన్టీఆర్ నాంది పలికారని పేర్కొన్నారు. అలాగే పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నేడు టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నడుస్తున్నారని తెలిపారు. తాత అడుగుజాడల్లో మనవడు నారా లోకేష్ పేద ప్రజలకు యువతకు అండదనగా ఉన్నారని పేర్కొన్నారు.

అదేవి ధంగా యువత ఎన్టీఆర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ, మండల నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు, యువత, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు

శ్రీకాళహస్తిలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగానిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా పట్టణంలోని అయ్యలనాడు చెరువు ప్రాంతం, రాజీవ్ నగర్ కాలనీ, డిగ్రీ కళాశాల సమీపంలోని ఈద్గా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారు జామున నుంచే ముస్లింలు కొత్త దుస్తులు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనా స్థలాలకు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఈద్గా మసీదుల్లో ఇమామ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్ నిర్వహించగా, దేశం, రాష్ట్రం శాంతి సౌభాగ్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థనలు చేశారు. సమాజం లో సోదరభావం, ఐక్యత, మానవత్వం పెంపొందాలని ఆకాంక్షించా రు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.బక్రీద్ సందర్భంగా పలుచోట్ల ప్రత్యేక విందులు ఏర్పాటు చేసి బంధు మిత్రులను ఆహ్వానించారు.

అలాగే పేదలకు ఆహారం, దుస్తులు పంపిణీ చేస్తూ దాతృత్వాన్ని చాటుకున్నారు. అవసరమైన వారికి సహాయం చేయడం బక్రీద్ పండుగ ప్రత్యేకత అని మత పెద్దలు తెలిపారు.

పండుగ సందర్భంగా ఈద్గా మసీదుల పరిసర ప్రాంతాలు జనసందోహంతో కళకళలాడాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టి పరిస్థితిని పర్యవేక్షించారు.

ట్రాఫిక్‌కు అంతరా యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

శ్రీకాళహస్తిలో బక్రీద్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో, సామరస్య భావంతో ఘనంగా జరగడం విశేషం. వివిధ వర్గాల ప్రజలు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

ప్రజా విప్లవ నాయకుడు యన్టీఆర్!

శ్రీకాళహస్తి మే 28 (మనసులో మాట) : పేదవాడి గౌరవాన్ని పాలనలో ప్రతిబింబించిన ప్రజా విప్లవ నాయకుడు, "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అన్న భావనతో ప్రజారంజక పాలన అందించిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు.రాముడైనా, కృష్ణుడైనా, వెంకటేశ్వరస్వామి అయినా మనకు గుర్తొచ్చే ఒకే ఒక్క రూపం.. మన నందమూరి తారకరామారావు అని, నేడు ఆ యుగపురుషుడి 103 వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కూడలిలో ఆయన చిత్రపటాన్ని ఉంచి పూజలు చేసి, ఘన నివాళులు అర్పించారు.సినిమా రంగంలో రికార్డుల రారాజుగా వెలుగొందుతూ, ప్రజాసేవ చేయాలని రాజకీయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సంస్కరణల సృష్టికర్త మన అన్న నందమూరి తారకరామారావు అని, ఒకే ఒక్క జీవితంలో ఇన్ని వందల కోట్ల మంది గుండెల్లో దేవుడిగా నిలవడం కేవలం అన్నగారికే సాధ్యమైందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 22 వ వార్డు అధ్యక్షుడు పూల శేఖర్,వార్డు నాయకులు పసుపులేటి శంకరయ్య, రమేష్,శివ,సులేమాన్,శేషు,రవి,సూరి, కోటయ్య, మిన్నల్ రవి,డా.యం.ఉమేష్ రావు,కోట చంద్రశేఖర్,కృష్ణమూర్తి,తెలుగు మహిళలు పలువురు పాల్గొన్నారు.

ప్రజా విప్లవ నాయకుడు యన్టీఆర్!

శ్రీకాళహస్తి మే 28 (మనసులో మాట) : పేదవాడి గౌరవాన్ని పాలనలో ప్రతిబింబించిన ప్రజా విప్లవ నాయకుడు, "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అన్న భావనతో ప్రజారంజక పాలన అందించిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు.

రాముడైనా, కృష్ణుడైనా, వెంకటేశ్వరస్వామి అయినా మనకు గుర్తొచ్చే ఒకే ఒక్క రూపం.. మన నందమూరి తారకరామారావు అని, నేడు ఆ యుగపురుషుడి 103 వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కూడలిలో ఆయన చిత్రపటాన్ని ఉంచి పూజలు చేసి, ఘన నివాళులు అర్పించారు.

సినిమా రంగంలో రికార్డుల రారాజుగా వెలుగొందుతూ, ప్రజాసేవ చేయాలని రాజకీయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సంస్కరణల సృష్టికర్త మన అన్న నందమూరి తారకరామారావు అని, ఒకే ఒక్క జీవితంలో ఇన్ని వందల కోట్ల మంది గుండెల్లో దేవుడిగా నిలవడం

కేవలం అన్నగారికే సాధ్యమైందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 22 వ వార్డు అధ్యక్షుడు పూల శేఖర్,వార్డు నాయకులు పసుపులేటి శంకరయ్య, రమేష్,శివ, సులేమాన్, శేషు,రవి,సూరి, కోటయ్య, మిన్నల్ రవి,డా.యం.ఉమేష్ రావు,కోట చంద్రశేఖర్,కృష్ణమూర్తి,తెలుగు మహిళలు పలువురు పాల్గొన్నారు.

కేరళలో సిపిఎం విశిష్టతను దెబ్బతీసే సత్తా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు

ఏర్పేడు మే 28 (మనసులో మాట) :

కేరళం మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ నివాసంపై ఈడి దాడులు నిర్వహించడం రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని సిపిఎం నాయకులు మండిపడ్డారు. ఇటువంటి చర్యల ద్వారా కేరళంలో సిపిఎం పార్టీకి ఉన్న ప్రజాదరణను దెబ్బతీయాలని బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవ హరిస్తోందని స్థానిక సిపిఎం జిల్లా నాయకులు రంగయ్య ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఈడి దాడులను నిరసిస్తూ గురువారం రేణిగుంట, శ్రీకాళహస్తి లింక్ రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ.. దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజురోజుకూ పెరిగిపోయి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని పేర్కొన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగ యువత, మేధావులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను, ముఖ్యంగా కమ్యూనిస్టు నాయకులను లక్ష్యంగా చేసుకొని ఈడి, సిబిఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను

దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సంస్థలను ఆయుధాలుగా ఉపయోగిస్తోందని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాంబాబు, వెంకటేష్, వెంకటాద్రి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

పలమనేరు మే 28(మనసులో మాట):పలమనేరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు ఆర్వీ బాలాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబులు మాట్లాడుతూ.. తెలుగు జాతి గౌరవాన్ని దేశ రాజధాని ఢిల్లీలో గర్వంగా చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో కొత్త ఒరవడిని తీసుకొచ్చి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. పేదలు, బీసీలు, మహిళల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి సామాన్య ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.

మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి నాయకుల్లో ఎన్టీఆర్ ఒకరని, మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో వారి అభివృద్ధికి బాటలు వేసారని గుర్తు చేశారు. బీసీల అభ్యున్నతి కోసం ప్రత్యేక కృషి చేసిన దూరదృష్టి గల నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, టీడీపీ నాయకులు కుట్టి,నాగరాజు, మదన్, శ్రీధర్, కిరణ్, అమరనాథ రెడ్డి, బిఆర్సి కుమార్, ఖాజా,సుధాకర్,మురళీ, సోమశేఖర్, లోకేష్, శ్రీనివాసులు,చిన్ని,కిషోర్, వెంకటరమణ, నాగేంద్ర, మూర్తి, శీన, మురళి, ఉగ్రహణం సోమశేఖర్ నాయుడు, విజయ్, మోహన్, నదీ మ్, లోకేష్, గణేష్, కృష్ణారెడ్డి, శంకర, ప్రకాష్, సుబ్బ నాగయ్య,మహిళా నాయకురాలు పర్వీన్,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్!

ఎస్ఐ హనీఫ్ చేతుల మీదుగా పలువురికి సన్మానం

నెల్లూరు జిల్లా బ్యూరో /పొదలకూరు(మనసులో మాట) మే 28:

పొదలకూరులో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని వీరంపల్లి రోడ్ లో వున్న ఈద్గాలో ఉదయం బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా ముస్తక్ మదని మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అన్నారు. ఇస్లాం ధర్మం కోసం త్యాగాలు చేసిన పలువురు ప్రవక్తల జీవిత చరిత్ర గురించి వివరించారు. బక్రీద్ అంటే కేవలం జంతువులను బలి ఇవ్వడమే కాదు.. బక్రీద్ అంటే మనలోని స్వార్థాన్ని, అహంను కూడా త్యజించడమే అని అన్నారు. అలాగే ప్రతి వ్యక్తి త్యాగం, జాలి, ప్రేమ, దయ అనే సుగుణాలను కలిగి వుండాలన్నారు. ఇప్పుడు మనం చేసే పాప –పుణ్యాలను బట్టే స్వర్గ–నరక ప్రాప్తం కలుగుతుందన్నారు. అనంతరం పేదలకు దాన ధర్మాలు చేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం టెన్త్, ఇంటర్ టాప్పర్స్ కు , వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ఎస్ఐ హనీఫ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు చుట్టుపక్కల గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

నిప్పు, విజయన్ తో చెలగాటం వద్దు : సీపీఎం

శ్రీకాళహస్తి మే 28 (మనసులో మాట) : నిప్పుతో, విజయన్ తో చెలగాటమాడొద్దని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి కేంద్రానికి హెచ్చరిక చేశారు. తమ జేబు సంస్థ ఈడీతో ప్రతి పక్షాలను అణగదొక్కాలని చూస్తే తగిన పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కేరళం మాజీ సీఎం, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రతిపక్ష నేత పినరయి విజయన్ పై కేంద్రం ఈడీ దాడులు చేయించడంపై గురువారం సీపీఎం శ్రేణులు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపాయి. రాజకీయాల్లో అవినీతి మచ్చలేని నాయకుడు విజయన్ అని మణి కొనియాడారు. ఆయన్ను, సీపీఎంను కేరళంలో దోషులుగా చిత్రీకరించాలనే దురుద్దేశంతో మోడీ ప్రభుత్వం ఈడీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సహకరిస్తోందని మండిపడ్డారు. ఆ రెండూ ఒకే తానులో ముక్కలేనని గుర్తు చేశారు. వాషింగ్ మెషీన్ పాలసీ కమ్యూనిస్టులకు వర్తించవని, బీజేపీ పాపాలను అదే మెషీన్ లో వేసి కడిగేస్తారని స్పష్టం చేశారు. పెనగడం గురవయ్య, గురునాథం, రాజా, ఉస్మాన్ బాషా, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ జట్టుకు సాయి కిషోర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎంపిక

పలమనేరు మే 28(మనసులో మాట) : గురువారం ఉదయం నిర్వహించిన చిత్తూరు జిల్లా జూనియర్ బాలుర ఫుట్‌బాల్ ఎంపికల్లో సాయి కిషోర్ జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి జట్టుకు ఎంపిక కావడం విశేషం .ఎంపికైన విద్యార్థులు జైసిం, అబుతలహ, రిహాన్‌లు ప్రతిభ కనబరిచి జిల్లా మీట్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా సాయి కిషోర్ కళాశాల కరస్పాండెంట్ కే. కిషోర్ కుమార్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కళాశాల అధ్యాపక బృందం, పీడీలు కూడా ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల్లో కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటడం గర్వకారణమని పేర్కొన్నారు.

ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామా రావు జయంతి వేడుకలు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 28 మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్.టి ఆర్ జయంతి పురస్కరించుకొని కలెక్టరేట్ మీటింగ్ హలు లో ఆయన చిత్రమతానికి పూల మాల వేసి జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్.టి.ఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్. ఓ జి. నరసింహులు, సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్, జిల్లా టూరిజం ఆఫీసర్ జనార్దన్ రెడ్డి, సిపిఓ రాజశేఖర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 28, తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారిని దర్శించి కొని గరుడవా హన సేవలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ దంపతులు.

బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం దివంగత ఎన్టీ రామారావు చేసిన సేవలు మరువరానివి

కమలాపురం నియోజకవర్గ ఇంచార్జిపుత్తా నరసింహారెడ్డి. పరిశీలకులు. హిమబిందు

చెన్నూరు, మనసులో మాట,మే,28, బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగా దివంగత నందమూరి తారక రామారావు చేసిన సేవలు ప్రజల్లో చిరస్థాయిగా మర్చిపోలేని విధంగా ప్రజల్లో నిలిచిపోయారని కమలాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి. పుత్తానరసింహారెడ్డి. నియోజకవర్గ పరిశీలకు రాలు. హిమబిందు పేర్కొన్నారు. రెండు రోజులపాటు మహానాడు చెన్నూరు గోసుల కళ్యాణ మంటపంలో రెండు క్లస్టర్ పరిధిలో హైబ్రిడ్ వర్సవల్ విధానంలో నిర్వహిస్తున్న విధానాన్ని గురువారం పుత్తా నరసింహారెడ్డి. హిమ బిందు సందర్శించారు. వేదికపై ఉన్న స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఇవాళ అర్పించారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు మహానాడు ప్రసంగాలను డిజిటల్ స్క్రీన్ ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడుకు మంచి స్పందన లభించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ప్రతి క్లస్టర్ పరిధిలో స్వచ్ఛందంగా రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం ఆవిర్భవించిందని ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరో రానివని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధిదే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు నాయకులు నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కడప కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్. తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి(బుజ్జన్న) చెన్నూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి. మాజీ గ్రంథాలయ చైర్మన్ గాజులపల్లె రామకోటి రెడ్డి. మాజీ డిసిఎంహెచ్ చైర్మన్. పెడబల్లి ప్రతాపరెడ్డి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుమ్మల్ల మల్లికార్జునెడ్డి. పొట్టి పాటి రాణప్రతాప్ రెడ్డి. చంగల వెంకటసుబ్బయ్య. శివారెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పలువురు ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చిట్టివేలు జయగోపాల్ రాజీనామా

కొందరి ఒత్తిడితో బొజ్జల కుటుంబంపై విమర్శలు చేశాను..!

శ్రీకాళహస్తి మే 28 (మనసులో మాట) :శ్రీకాళహస్తి పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిట్టివేలు జయగోపాల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన తన రాజకీయ ప్రస్థానం, అనుభవాలను వివరించారు.

తాను మొదటి నుండి స్వర్గీయ ఎన్టీఆర్ వీరాభిమానినని, ఆయనపై ఉన్న అభిమానంతోనే తెలుగు దేశం పార్టీ స్థాపన సమయంలో శ్రీకాళహస్తి పట్టణంలో తొలి పార్టీ అధ్యక్షుడిగా పనిచేశానని తెలిపారు. అనంతరం 1987లో మున్సిపల్ కౌన్సిలర్‌గా, 1989లో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశానన్నారు. శ్రీకాళహస్తి ఉప ఎన్నికల సమయంలో స్వర్గీయ బొజ్జల గోపాల కృష్ణారెడ్డితో పరిచయం ఏర్పడిందని, అప్పటి నుండి దాదాపు 30 సంవత్సరాల పాటు ఆయనను అనుసరిస్తూ నమ్మిన వ్యక్తిగా, కుటుంబ సభ్యుడిగా మెలిగానని పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైన సమయంలో కూడా బొజ్జల కుటుంబం తనకు అండగా నిలిచిందని, తన ఇద్దరు కుమార్తెల వివాహాల సందర్భంలో కూడా ఆర్థిక సహాయం చేశారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే, బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆరోగ్యం క్షీణించిన సమయంలో కొందరు స్వార్థపరులు తనపై తప్పుడు ఆరోపణలు చేసి పార్టీకి దూరం చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఆ పరిస్థితుల్లో మనస్తాపానికి గురై మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడుతో కలిసి వైయస్సార్ పార్టీలో చేరినట్లు తెలిపారు. వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో తాను ఎలాంటి పదవులు ఆశించలేదని, కానీ మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వారి కుటుంబం కూడా తన కుటుంబానికి అండగా నిలిచిందని తెలిపారు. ముఖ్యంగా తన కుమార్తెల వివాహాల సమయంలో ఆర్థిక సహాయం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తాను వైయస్సార్ పార్టీలో కొనసాగినా తన మనసు మాత్రం ఎప్పుడూ తెలుగు దేశం పార్టీ పైనే ఉండేదని, 2024 తర్వాత వైయస్సార్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నానని చెప్పారు. ఈ నేపథ్యంలో తన ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తనను ఆదరించిన నాయకులు, కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్న చివరి రోజుల్లో కొందరి ఒత్తిడితో బొజ్జల కుటుంబంపై విమర్శలు చేసినందుకు స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబానికి పత్రికాముఖంగా క్షమాపణలు కోరారు. తనను మన్నించాలని విజ్ఞప్తి చేశారు.

మనసులోమాట KANCHARLA

రెండవ రోజు ఘనంగా ప్రారంభమైన మహానాడు కార్యక్రమాలలో భాగంగా 104వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన.. ఎమ్మెల్యే

వేంకటగిరి – మే – 28(మనసులో మాట):తిరుపతి జిల్లా వెంకటగిరి పట్నం లో వర్చువల్ మహానాడు ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు కార్యక్రమాలను వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అత్యంత వైభవం గా ప్రారంభించారు. ఈరోజు కార్యక్రమం ప్రారంభంలో భాగంగా మొదటగా వేంకటగిరి పట్టణములో ఎన్టీఆర్ కాలనిలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎమ్మెల్యే రామకృష్ణ మరియు పార్టీ ముఖ్య నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం జరిగిన పట్టణములో వా= గార్డెన్ నందు ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.

ఆయన 104వ జయంతి ఉత్సవాలను ఇలా మహానాడు వేదికగా జరుపుకోవడం మనందరికీ దక్కిన అదృష్టమని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వా= గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై పార్టీ శ్రేణులు, మహిళలు మరియు చిన్నారుల సమక్షంలో ఎన్టీఆర్ జయంతి కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ మహానాడు రెండవ రోజు సభకు నియోజకవర్గ స్థాయి నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఘనంగా జరిగిన బక్రీద్ పండుగ వేడుకలు

ధర్మవరం మే 28 (మనసులో మాట) పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో ఈద్గా మైదానము, తదితరుల చోట్ల వందల సంఖ్యలో ముస్లిం సోదరులు బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ,ముత్తు వల్లీలు బక్రీద్ పండుగ విశిష్టతను తెలుపుతూ అందరికీ ఈద్ ముబారక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అబ్రజ్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకుంటూ జరుపుకునే పండుగే బక్రీద్ పండుగ అని తెలిపారు. దీనిని సాటివారితో కలిసి పాలు పంచుకోవాలని చెప్పే కుర్బానీ ఆచారం, ఇస్లాం మతంలోని మానవతా వాదాన్ని చాటు తోంది అని తెలిపారు. అల్లాపై విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ పండుగను జరుపుకుంటామనీ తెలిపారు. బక్రీదు పండుగ త్యాగానికి, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. తదుపరి బక్రీద్ పండుగ సందర్భంగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక్క మధుసూదన్ రెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియ జేశారు. మసీదులు, ఈద్గా మైదానం వద్ద ప్రత్యేకమైన పోలీస్ భద్రత;;; పట్టణంలోని ఈద్గా మైదానము, మసీదులు, ఇతర ప్రాంతాల వద్ద జిల్లా ఎస్పీ, ఇన్చార్జి డిఎస్పి ఆదేశాల మేరకు వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సీఐ రెడ్డప్ప, గట్టి పోలీస్ బందోబస్తును నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ముందు రోజే మత పెద్దలతో పోలీసులు మాట్లాడి కావలసిన సహాయ సహకారాలను అందిస్తామని కూడా తెలపడం జరిగింది. మొత్తం మీద ముస్లిం సోదరులందరికీ కలిసిమెలిసి సామరస్యంగా బక్రీద్ పండుగ జరుపుకోవడం పట్ల ముస్లిం సోదరులకు పోలీసులు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియ జేశారు.

విద్యార్థుల అభివృద్ధికి పద్మశాలి బహుత్తమ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. అధ్యక్షులు పుత్తా రుద్రయ్య, ప్రధాన కార్యదర్శి మేటికల బాల కుల్లాయప్ప

ధర్మవరం మే 28 (మనసులో మాట) విద్యార్థుల అభివృద్ధికి పద్మశాలీయ బహుత్తమ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అధ్యక్షుడు పుత్తా రుద్రయ్య ప్రధాన కార్యదర్శి మేటి కల బాల కుల్లాయప్ప, ఉపాధ్యక్షులు జింక నాగభూషణ, కోశాధికారి వడుకుల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని మార్కెట్ వీధిలో గల శ్రీ పద్మశాలి ఆ బహుత్తమ కళ్యాణ మండపము నందు గత సంవత్సరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తూ, ఘనంగా సంఘం తరఫున సన్మానించడం జరిగిందన్నారు. ఇందులో పదవ తరగతి 22 మందికి ప్రథమ బహుమతిగా రూ .3,500, ద్వితీయ బహుమతిగా 3 వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 2500 రూపాయలు, మిగిలిన వారికి ప్రోత్సాహక నగదు బహుమతిగా వెయ్యి రూపాయలు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో ఏడు మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో ప్రథమ బహుమతి 4000 రూపాయలు, ద్వితీయ బహుమతి 3500 రూపాయలు, తృతీయ బహుమతిగా మూడు వేల రూపాయలు కమిటీ వారిచే అందజేయడం జరిగిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పద్మశాలీయ కులస్తుల విద్యార్థులకు తమ వంతుగా కమిటీ తరఫున వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు పోలంకి వెంకటరామయ్య, పోలంకిలక్ష్మీనారాయణ , బుధారపుశ్రీనివాసులు, కుంటూ మల్ల నారాయణ , ఆర్పిటిలక్ష్మీకాంతం, నాగమల్లి వెంకటస్వామి తోపాటు ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు కార్యనిర్వాహక సభ్యులు డైరెక్టర్లు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిప్పు, విజయన్ తో చెలగాటం వద్దు : సీపీఎం

శ్రీకాళహస్తి మే 28 (మనసులో మాట) : నిప్పుతో, విజయన్ తో చెలగాటమాడొద్దని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి కేంద్రానికి హెచ్చరిక చేశారు. తమ జేబు సంస్థ ఈడీతో ప్రతి పక్షాలను అణగదొక్కాలని చూస్తే తగిన పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కేరళం మాజీ సీఎం, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రతిపక్ష నేత పినరయి విజయన్ పై కేంద్రం ఈడీ దాడులు చేయించడంపై గురువారం సీపీఎం శ్రేణులు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపాయి. రాజకీయాల్లో అవినీతి మచ్చలేని నాయకుడు విజయన్ అని మణి కొనియాడారు. ఆయన్ను, సీపీఎంను కేరళంలో దోషులుగా చిత్రీకరించాలనే దురుద్దేశంతో మోడీ ప్రభుత్వం ఈడీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సహకరిస్తోందని మండిపడ్డారు. ఆ రెండూ ఒకే తానులో ముక్కలేనని గుర్తు చేశారు. వాషింగ్ మెషీన్ పాలసీ కమ్యూనిస్టులకు వర్తించవని, బీజేపీ పాపాలను అదే మెషీన్ లో వేసి కడిగేస్తారని స్పష్టం చేశారు. పెనగడం గురవయ్య, గురునాథం, రాజా, ఉస్మాన్ బాషా, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదినోత్సవ వేడుకలు

ధర్మవరం మే 28 (మనసులో మాట) ధర్మవరం డివిజన్ పరిధిలోని రాప్తాడు టిడిపి ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదినోత్సవ వేడుకలు ధర్మవరం పట్టణంలోని పిఆర్టి వీధిలో గల షాదీ మహల్లో రెండవ రోజు మహానాడు సందర్భంగా 18 వ వార్డు గాంధీనగర్ టిడిపి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తోపాటు టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, షీట్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ కమతం కాటమయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పురుషోత్తం గౌడ్ వారి సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరిటాల రవీంద్ర అడుగుజాడల్లో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ నియోజకవర్గానికి చేస్తున్న సేవలను వారు కొనియాడారు. తెలుగుదేశం కార్యకర్తకు ఎల్లప్పుడూ టిడిపి పార్టీ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారిని, వారికి ఏ కష్టం వచ్చినా టిడిపి అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం మే 28 (మనసులో మాట) ధర్మవరం నియోజకవర్గంలో గల 12 క్లస్టర్లలో మే నెల 27, 28 రెండు రోజులపాటు హైబ్రిడ్, వర్చువల్ విధానంలో జరిగిన మహానాడు సభలను విజయవంతం కావడానికి కృషి చేసి కార్యకర్తలు, నాయకులకు ధర్మారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాజరు శాతంలో మన ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో 4వ స్థానం, రాయలసీమలో మొదటి స్థానం రావడానికి అవిశ్రాంత కృషి సల్పిన తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు, క్లస్టర్,యూనిట్ ఇన్చార్జులకు,బూత్ కన్వీనర్లకు లకు మండల,పట్టణ,వార్డ్ కన్వీనర్లకు,మరియు కమిటీ సభ్యులకు కుటుంబ సాధికారిక సభ్యులకు, తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,మండల పార్టీ కుటుంబ సభ్యులందరికీ క్లస్టర్ స్థాయిలో మహానాడు సభలను విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. టిడిపి నాయకులకు కార్యకర్తలకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని, ఏ కష్టం వచ్చినా తాను ముందు ఉంటానని వారు స్పష్టం చేశారు. జై తెలుగుదేశం అన్న నినాదంతో కార్యక్రమం ముగిసింది.

నాటు సారా తయారీ దారులు అరెస్ట్.. ఎక్సైజ్ సీఐ చంద్రమణి

ధర్మవరం మే 28 (మనసులో మాట) అనంతపురం అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వింగ్, ప్రసాద్ ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి నాటు సారాయి తయారీ దారులు ,అమ్మకం దారులపై జరిపిన దాడులలో నేలకోట తాండా గ్రామానికి చెందిన వడిత్య శంకర్ నాయక్ ను అరెస్ట్ చేసి, అతని నుంచి రెండు లీటర్ నాటు సారాయి ని స్వాదీనం చేసుకోవడమైనది అని వారు తెలిపారు. వారు మాట్లాడుతూతదుపరి అతని ని కోర్టు లో హాజరు పరిచి జుడీసియల్ రిమాండ్ కు పంపడమైంది అని తెలిపారు. ఎవరైనా నాటు సారాయి తయారు చేసినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకొంటామని, అదేవిధంగా తరచుగా ఎక్సైజ్ నేరములు చేసే వ్యక్తులను, పాత నేరస్థులను బైండోవర్ కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు. ఎవరైనా నాటు సారాయి తయారీ దారుల గురించి గానీ, అమ్మకం రవాణా చేసే వారి గురించి గానీ తెలిస్తే మాకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు. సమాచారం అందించిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె పంపిణీ.. మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య.

ధర్మవరం మే 28 (మనసులో మాట) పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో రెగ్యులర్గా 43 మంది పారిశుద్ధ్య కార్మికులకు 2023-24, 2024-25 కు సంబంధించిన రెండు సంవత్సరాలకు సబ్బులు, కొబ్బరినూనె మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకొని పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు ఆంజనేయులు, పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకు హాజరైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

పలమనేరు మే 28 (మనసులో మాట) :పలమనేరు లయన్స్ క్లబ్ లో పలమనేరు మండల నాయకుల ఆధ్వర్యంలో జరిగినటువంటి రెండో రోజు మహానాడు ముగింపు కార్యక్రమానికి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగరాజ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, భరత్ బెజవాడ, జగదీష్ నాయుడు, పెద్దబ్బ, అమరనాథ్ రెడ్డి, నరేష్ రెడ్డి,వెంకటముని రెడ్డి, స్వసంత్రబాబు, రామచంద్ర నాయుడు,గిరిబాబు,శీను రెడ్డి,మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ధర్మవరం మహానాడులో తగ్గని తమ్ముళ్ల జోరు

2వ రోజు అదే స్పందన.. రెపరెపలాడిన పసుపు జెండాలు

ధర్మవరం మే 28 (మనసులో మాట) పసుపు పండుగ వేళ ధర్మవరం నియోజవర్గంలో రెండవ రోజు అదే జోరు కనిపించింది. ఎటు చూసిన పసుపు జెండాలు రెపరెపలాడిస్తూ.. ఎన్టీఆర్ కు ఘనమైన నివాళి అర్పిస్తూ.. పార్టీ కోసం పునరింకితమవుతామంటూ మహానాడు కార్యక్రమాన్ని ముగించారు. రెండవ రోజు మహానాడులో గొట్లూరు గ్రామం హైలెట్ గా నిలిచింది. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరామ్ ఆధ్వర్యంలో గొట్లూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించి శ్రీరామ్ ర్యాలీ ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలే కాకుండా సామాన్య జనం కూడా మహానాడులో భాగస్వామ్యమయ్యారు. గొట్లూరు, ధర్మవరంలో జరిగిన కార్యక్రమాల్లో హిందూపురం ఎంపీ పార్థసారథి, అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు. గొట్లూరుతో పాటు ధర్మవరంలోని ఎర్రగుంట సర్కిల్, తెలుగుదేశంపార్టీ క్యాంప్ కార్యాలయం, పి.ఆర్.టి స్ట్రీట్ షాది మహల్, కేపిటి స్ట్రీట్ కొత్త ఆర్యవైశ్య సత్రం, శాంతినగర్ శ్రీరాముని కళ్యాణమండపం, కొత్తపేట శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో జరిగిన మహానాడు కార్యక్రమాల్లో శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేక్ కట్ చేసి నేతలు సంబరాలు చేసుకున్నారు. మరోవైపు కొన్ని చోట్ల ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు కూడా నిర్వహించారు.

12క్లస్టర్ల పరిధిలో తొలి రోజు 11వేల మంది హాజరై రాష్ట్రంలో ధర్మవరాన్ని 4వ స్థానంలో నిలిపారన్నారు. దీని ద్వారా మన బలం ఏంటో మనం మరోసారి చూపించామన్నారు.

రాష్ట్రం ఎప్పుడు అభివృద్ధి చెందిందన్నా.. అది టీడీపీ అధికారంలో ఉన్నప్పుడేనని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఎన్ని సంక్షోభాలు వచ్చినా పార్టీని ఇన్ని రోజులు చెక్కు చెదరకుండా చేసిన నాయకుడు చంద్రబాబునాయుడు అని.. ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ధర్మవరంలో తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నిలబడింది కార్యకర్తలేనన్నారు. నేను రాప్తాడు నియోజకవర్గాన్ని వదిలేసి ఒంటరిగా వస్తే.. ఇక్కడ నాయకులు, కార్యకర్తలే ముందుకు నడిపించారన్నారు. నాలుగేళ్ల పాటు పార్టీని బలంగా నిలిపారన్నారు.

నాకు పదవుల కంటే మీ ప్రేమ ముఖ్యమని స్పష్టం చేశారు.

రానున్న కాలంలో మరింత బలంగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిద్దామన్నారు. కచ్చితంగా ఇక్కడ కష్టపడిన ప్రతి ఒక్కరికీ పదవులు వచ్చేలా చేసి.. ధర్మవరాన్ని అభివృద్ధి చూసి మీ రుణం తీర్చుకుంటానని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.

రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది. శ్రీ సత్య సాయి సేవా సమితి-2 నిర్వాహకులు.

ధర్మవరం మే 28 (మనసులో మాట) ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సేవ చేయడంలో నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి-2, పి ఆర్ టి వీధి సుబ్బదాసు భజన మందిరం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లోని 250 మంది రోగులకు ఉదయము, పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు, వైద్యులు సిస్టర్లు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా కీర్తిశేషులు గిరి బోయిన ఆదెన్న, యశోదమ్మ జ్ఞాపకార్థం (నందిని శారీస్) భాస్కర్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్

మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి-2 నిర్వాహకులు చేస్తున్న ఇటువంటి సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు దాతలు కూడా ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

తెదే పార్టీ ఆవిర్భావం నుండి సభ్యత్వం ఉన్న సీనియర్లతో సన్మానం

వెంకటగిరి మే 28 (మనసులో మాట): స్వర్గీయ నందమూరి తారక రామారావు 104వ జయంతి వేడుకలు ఘనంగా నాగేశ్వరి ఫంక్షన్ హాల్ నందు వెంకటగిరి రూరల్ తెదేపా నాయకులు ఎమ్మెల్యే ఆదేశాలతో కేక్ కట్ చేసిఘనంగాజరుపుకున్నారు. లైవ్ లో వస్తున్న వర్సవల్ మహానాడు కార్యక్రమాన్ని మహిళకా ర్యకర్తలు, కార్యకర్తలు,నాయకులు ఉత్సవంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, బుచ్చయ్య చౌదరి, ప్రసంగాల



నుతిలకించారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు సభ్యత్వం ఉన్న సీనియర్ నాయకులకు సాలవాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వెంకటగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం, పప్పు చంద్రమోహన్ రెడ్డి, ముద్ద మురళి గౌడ్, మగ్గంవెంకటచలం, చాట్ల ముంగత్నం, రామచంద్రయ్య, మచ్చల వేణుగోపాల్, జలగం బాబు, బత్తిన పట్ల నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూళ్ళూరుపేట ఈద్గాలో ప్రశాంతంగా బక్రీద్ నమాజ్: భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ ఎం. మురళీకృష్ణ



సూళ్లూరుపేట మే 28 (మనసులో మాట)

సూళ్ళూరుపేట : తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట పట్టణ పరిధిలోని మాన్నారుపోలూరు ఈద్గా మైదానంలో బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ పండుగ సందర్భంగా సూళ్ళూరుపేట, తడ మరియు వాటి పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చిన సుమారు 2000 మంది ముస్లిం సోదరులు ఈద్గా మైదానంలో ఒకేచోట చేరి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు.

అనంతరం సమాజంలో శాంతిసౌభాగ్యాలు వర్ధిల్లాలని ప్రార్థిస్తూ, ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ క్రమంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా మరియు అల్లర్లకు తావులేకుండా సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ నేతృత్వంలో పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ మాట్లాడుతూ... సూళ్ళూరుపేట, తడ పరిసర ప్రాంతాలలో బక్రీద్ పండుగ ప్రార్థనలు జరుగుతున్న అన్ని ప్రదేశాలలో ఎలాంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల గట్టి జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు సిబ్బందిని వ్యూహాత్మకంగా రంగంలోకి దించామని, ప్రతి ఒక్కరూ పండుగను సోదరభావంతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన కోరారు. ఎవరైనా సమాజంలో శాంతికి విఘాతం కలిగిస్తూ గొడవలు సృష్టించాలని చూసినా, లేదా అల్లర్లకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

పట్టణ ప్రముఖులు, ముస్లిం మత పెద్దల సహకారంతో మరియు పోలీస్ శాఖ తీసుకున్న ముందస్తు భద్రతా చర్యల వల్ల ఎక్కడా ఎలాంటి చిన్న సంఘటన కూడా చోటు చేసుకోకుండా బక్రీద్ పండుగ ప్రార్థనలు అత్యంత విజయవంతంగా, ప్రశాంతంగా ముగిశాయని సీఐ మురళీకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

యుద్ధ సైనికు లాగా పని చేయాలి....మండల పార్టీ అధ్యక్షుడు

బాలాయపల్లి (మనుసులో మాట) :-

స్థానిక సంస్థ ఎన్నికలు త్వరలో రానున్నాయి మండలం లోని ప్రతి పంచాయతీ లో ఉన్న కార్యకర్తల నుంచి యుద్ధ సైనికులు లాగా పనిచేసే పంచాయతీ సర్పంచ్ గా గెలిపిం చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల పార్టీ అధ్యక్షుడు రాయి సత్యం నాయుడు పేర్కొన్నాడు. గురు వారం మండల కేంద్రంలో మహానాడు ముగింపు కార్యక్ర మం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 24 పంచాయతీల్లో గ్రామ సర్పంచి పోటీ ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని కోరా రు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తెలియజేయాలని కోరారు.

అండగా ఉంటాం.....అందరం పని చేద్దాం మాజీ ఎంపీపీ :-

మండలంలో ఉన్న 54 గ్రామాలలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం అందరం కలిసి స్థానిక సంస్థల్లో కనివిని ఎరగని రీతిలో గెలిపించుకుందామని బాలయ్య పల్లి మాజీ ఎంపీపీ,వెంకటగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగం శెట్టి భాస్కరరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే నాయకులుగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్ని సంక్షేమ పథకాలు అందజేశారు ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కలిగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొనియాడారు.నాయకులకు నేను కోరుకునేది ఒకటే అందరం పనిచేద్దాం మనమంటే ఏందో నిరూపించుకుందామని పిలుపునిచ్చారు.

పథకాలే మనకు అండ ...మాజీ మండల పార్టీ అధ్యక్షుడు:-

రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన పథకాలే మనందరికీ అండని ఆ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థ ఓట్లు అడిగి గెలిపించుకుందామని మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం పని చేద్దాం ప్రజల వద్ద నుంచి ఫలితం తీసుకుందాం గ్రామాల అభివృద్ధి చెందాలంటే మండలములోని ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేయాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని కోరారు.అనంతరం కేక్ కట్ చేసి మహానాడు సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మల్లిమాల గోపికృష్ణ రెడ్డి,కూను శ్రీహరి,సీసీ నాయుడు,భైరవరం రాజగోపాల్ నాయుడు,నిడిగల్లు సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, యనమల చెంచు కృష్ణయ్య,,మద్దూరి కృష్ణ,భైరవరం మాజీ సహకార సంఘం అధ్యక్షుడు దాసరి ప్రభాకర్ నాయుడు,పిగిలా వెంకటేశ్వర్లు నాయుడు,కాటన్ బెడ్ సురేందర్ రెడ్డి,తాళ్లూరు ప్రసాద్ నాయుడు ,చిత్తూరు ఈశ్వరయ్య ,చిత్తూరు పద్మయ్య ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్

గంగాధరనెల్లూరు, మే 28 (మనసులో మాట): పెనుమూరు నూరని మసీదు కమిటీ అధక్షులు ఎస్ మహబూబ్ బాషా అధ్వర్యం ముస్లిం సోదరులు గురువారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పురవీధుల్లో అల్లాహు అక్బర్ అంటూ ముస్లింలు ర్యాలీగా ఈద్గా వరకు చేరుకున్నారు. బక్రీద్ ప్రార్థనలు జరిగాయి. మాత గురువు అహ్మద్ బక్రీద్ యొక్క ప్రమాక్యుత ను ముస్లిం సోదరులకు బోధించారు. తరువాత ప్రతేక్య పార్థనలూ జరిపారు. ఇందులో మసీద్ కమిటీ అధ్యక్షులు నా మహబూబ్ భాషా, ఉపాధ్యక్షులు నా అల్తాఫ్ హుస్సేన్, మున్నా ఖాన్, జిక్రియ భాషా, గౌస్ భాష, రఫీ, గఫూర్, ఈక్రమ్,ఆజాద్ బాషా,యాకుబ్ ఖాన్, యువకులు ముజిబుర్ రెహ్మాన్, ఆసిఫ్ తదితరులు పాల్గున్నారు.

స్వర్గీయ ఎన్టీ రామారావు 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఘన నివాళి



సూళ్లూరుపేట మే 28 (మనసులో మాట) మహా నటుడు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామా రావు 103 వ జయంతి సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ మన్నారు పోలూరు నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.

నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఎన్టీ రామారావు పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, పార్టీ చేపట్టి నెలలలోని అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఎన్టీ రామారావు తర్వాత తెలుగుదేశం పార్టీ కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. పై కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, సుధాకర్ రెడ్డి, పిట్ల సుబ్రహ్మణ్యం, ఏజీ కిషోర్, మోదుగుల కృష్ణయ్య, పామూరు మునిస్వామి, నాప శ్రీనివాసులు, పిచ్చుక శ్రీనివాసులు, బండ్ల యుగంధర్, శేఖర్, శివాలయం బోర్డు మెంబర్ పల్లమాల సుమతి, తదితరులు పాల్గొన్నారు.

దేవళంపేటలో మినీ మహానాడు

గంగాధర నెల్లూరు, మే 28(మనసులో మాట):
వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా పార్టీ జెండాలు, బ్యానర్లు, నాయకుల ఫ్లెక్సీలతో పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహిస్తూ పార్టీ నినాదాలతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కిషన్ చంద్, క్లస్టర్ ఇంచార్జ్ రమణారెడ్డి పాల్గొని పార్టీ ఆశయాలు, ఎన్టీఆర్ ప్రజాసేవలను కార్యకర్తలకు వివరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలనిపిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా హాజరైన మండల బీజేపీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీకగా నిలిచారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి

తెలుగుజాతి గౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 28
దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ఎన్టీఆర్103వ జయంతి సందర్భంగా ఆయన గురువారం డిమాండ్ చేశారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అటు సినీ రంగంలో రాజకీయ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకోవడం జరిగిందని గుర్తు చేశారు. తిరుపతి మహానగరంలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. వాటిలో ప్రధానంగా సిమ్స్, బర్డ్స్, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. అలాగే కిలో కి రూపాయికి బియ్యం పథకాన్ని కూడా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఎన్టీ రామారావు రాజకీయ పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్టీఆర్ ఆశ యా సాధన సైనికులు లాగా పనిచేస్తామన్నారు . అనంతరం తెలుగుదేశం పార్టీ పరిశీలకు రాలు పర్వీన్ తాజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడు వర్చువల్ ద్వారా ఏడు కోట్ల 50 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని వివరించారు. మహానాడులో 20 ప్రతిపాదనలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రజలకు విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలుగు జాతిలో చిరస్థాయిగా ఎన్టీఆర్ నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనర్ మహేష్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు బుల్లెట్ రమణ, రూపేష్ కుమార్, రాము, మన్నెం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పినరయి విజయన్‌పై ఈడి దాడులను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుంది.

బెదిరింపులు, ఈడి దాడులతో ప్రశ్నించే గొంతుకలను అణచలేరు.

ప్రతిపక్షాలపై కక్షసాధింపు రాజకీయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 28 కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) నిర్వహించిన దాడులు పూర్తిగా రాజకీయ కక్షసాధింపులో భాగమేనని సిపిఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం నుంచి యశోద నగర్, సుందరయ్య నగర్, రైల్వే కాలనీ, దేవేంద్ర థియేటర్ మీదుగా పాత మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టీ. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని ఈడి, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగిస్తోందని మండిపడ్డారు. అధికారాన్ని ప్రశ్నిస్తే కేసులు, దాడులు, అరెస్టులు, మానసిక వేధింపులు చేయడం బిజెపి పాలనలో సాధారణమైందని విమర్శించారు. కేరళలో పదేళ్లపాటు ప్రజా సంక్షేమ పరిపాలన అందించిన పినరయి విజయన్‌పై ఉద్దేశపూర్వకంగా బురదజల్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఒకేసారి ఆయన బంధువుల ఇళ్లపై దాదాపు 12 ప్రాంతాల్లో ఈడి దాడులు నిర్వహించినప్పటికీ గంటల తరబడి సోదాలు చేసి ఎలాంటి ఆధారాలు కనుగొనలేకపోవడం బిజెపి కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్న బిజెపి, ప్రత్యర్థులను భయపెట్టే ప్రయత్నంలో కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ఇతర పార్టీల్లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు చేసిన నాయకులు బిజెపిలో చేరగానే "పవిత్రులు"గా మారిపోతున్నారని నాయకులు ఎద్దేవా చేశారు. ఇదే బిజెపి యొక్క "వాషింగ్ మిషన్ రాజకీయాలు" అని విమర్శించారు. బిజెపిలో చేరితే కేసులు మాయం అవుతాయని, లొంగకపోతే ఈడి దాడులు, సీబీఐ కేసులు, అరెస్టులు తప్పవని భయపెట్టే పరిస్థితిని దేశంలో సృష్టించారని మండిపడ్డారు.నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాయకులు విమర్శించారు. ఏటా కోట్లాది ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చి యువతను మోసం చేసిందన్నారు. నిరుద్యోగ యువతలో పెరుగుతున్న అసంతృప్తి, బిజెపి విధానాలపై పెరుగుతున్న వ్యతిరేకతకు తాజాగా ఏర్పడిన "కాక్రోచ్ జనతా పార్టీ"కి గంటల్లోనే వచ్చిన భారీ స్పందన నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యోగాలు, విద్య, ప్రజా సమస్యలు పక్కనబెట్టి మతోన్మాద రాజకీయాలతో దేశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం బిజెపి చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.దేశ రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరచడం, భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేయడం, మేధావులు, ఉద్యమకారులు, రాజకీయ ప్రత్యర్థులపై అక్రమ కేసులు నమోదు చేయడం బిజెపి పాలనలో తీవ్ర స్థాయికి చేరిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన సంస్థలను బిజెపి తన రాజకీయ అవసరాలకు వాడుకోవడం అత్యంత ప్రమాదకర పరిణామమని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తులంతా ఈ దాడులను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదురు నిలిచిన కమ్యూనిస్టు ఉద్యమం, నేడు బిజెపి మతోన్మాద రాజకీయాలను కూడా ధైర్యంగా ఎదుర్కొంటుందని నాయకులు స్పష్టం చేశారు. దేశాన్ని మత విద్వేషాలు, విభజన రాజకీయాల నుంచి కాపాడేందుకు సిపిఎం పెద్దఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. బెదిరింపులకు, అక్రమ దాడులకు సిపిఎం భయపడదని, ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా నిలబడుతూనే ఉంటుందని హెచ్చరించారు.
నిన్న ఢిల్లీలో సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీతో పాటు ఇతర అఖిల భారత నాయకత్వం ఈడి దాడులను నిరసిస్తూ ఆందోళన చేపట్టగా, వారిని పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడేనని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, నిరసన తెలిపే హక్కునే అణచివేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు ఎస్. జయచంద్ర, ఎన్. మాధవ్, పి. బుజ్జి, పి. సాయిలక్ష్మి, పి. హేమలత, ఎశీ. నరేంద్ర, ఆర్. మల్లికార్జున్ రావు, పి. చిన్న, ఎం. జయంతి, పి. రమేష్, శ్రీరాములు, వాసు, ప్రసాద్, రాము, విజయ్, మురళి, దాము, పార్థసారథి, లోకేష్, రామకృష్ణ, చల్లా వెంకటయ్య, సుందరం, ఎండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



చెన్నూరు, మనసులో మాట,మే 28 ,
చెన్నూరు మండలంలో త్యాగం, విశ్వాసానికి మరియు దాన గుణానికి ప్రతీక అయిన బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ పర్వదిన సందర్భంగా మండలంలోని వివిధ మసీదుల్లో, ఈద్గాలలో ప్రత్యేక పండుగ ప్రార్థనలు నిర్వహించారు.
హజ్ హౌస్ ఈద్గాలో ఉదయం 8 గంటలకు మత గురువు రఫీక్ సాహెబ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. చెన్నూరు ఖిలా మసీదులో ఉదయం 7 గంటలకు, చెన్నూరు షాహి మస్జిద్లో ఉదయం 7:30 మత గురువు సలీం సాహెబ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. మరియు కొండపేట ఈద్గాలో 8:30 గంటలకు బక్రీదు పండుగ ప్రార్థనలు జరిగాయి. భద్రతా కారణాల దృష్ట్యా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పండగ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

మురుగునీటి కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయకండి.

కమిషనర్ (ఎఫ్ఏ.సి.) శారదా దేవి.

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 28 ముటుగునీటి కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయకుండా శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి ప్రజలకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా గురువారం ఉదయం చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ, ఎన్.జి.ఓ.కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేయాలని, పాడై పోయిన రోడ్లను బాగు చేయాలని కోరారు. ముటుగునీటి కాలువల్లో చెత్తచెదారం వేయడం వలన చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని తెలిపారు. అలాగే ఎక్కడపడితే అక్కడ చెత్త కవర్లలో కట్టి పడేస్తున్నారని తెలిపారు. దీని వలన నగరంలో అపరిశుభ్రత ఎక్కువవుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనం వచ్చినప్పుడు ఇవ్వాలని కమిషనర్ కోరారు. ఇలా చేయడం వలన నగరం శుభ్రంగా ఉండడమే కాకుండా రోగాలు వచ్చే అవకాశం తగ్గుతుందని తెలిపారు. చెత్తను వేరు చేసి మునిసిపల్ సిబ్బందికి ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలో పాడై పోయిన అంతర్గత రోడ్లను మరమ్మత్తులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డీ.ఈ.లు రమణ, శిల్ప, శానిటేషన్ సూపర్వైజర్ చెంచయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి క్లస్టర్ మహానాడు విజయవంతం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో పోటెత్తిన తెలుగు తమ్ముళ్లు

అన్నమయ్య బ్యూరో మనసు లోమాటమే 28 రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో పసుపు పండుగ వాతావరణం సంతరించుకుంది. స్థానిక షేక్ కన్వెన్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన '1వ క్లస్టర్ మహానాడు రెండవ రోజు సమావేశం' అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా సాగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన , క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మరియు మండల స్థాయి ముఖ్య నాయకులు మంత్రి రాంప్రసాద్ రెడ్డి గజమాలతో, పూలబుట్టలతో ఘన స్వాగతం పలికారు.

సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా నిరుద్యోగ యువత సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని, జెండా మోసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్, సంకల్పాన్ని నింపుతాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డా ఎస్ఎండి షఫీ నాయక్ మరియు టీడీపీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్,అటవీ శాఖ డైరెక్టర్ ఎర్రగోల్ల రెడ్డెయ్య,మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల పరిధితో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, తెలుగు యువత, తెలుగు మహిళా విభాగ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యంలో తరలివచ్చారు. అడుగడుగునా పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో లక్కిరెడ్డిపల్లి టౌన్ పసుపుమయంగా మారింది. కార్యకర్తల నినాదాల మధ్య సమావేశం దిగ్విజయంగా ముగిసింది.

స్విమ్స్‌లో స్వర్గీయ పద్మశ్రీ డా॥ ఎన్.టి.ఆర్ 103వ జయంతి' వేడుకలు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 28 శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డా॥ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ స్విమ్స్ ఆవరణలోని స్వర్గీయ డా॥ ఎన్.టి.ఆర్. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డా॥ ఎన్.టి.ఆర్. 1986 సం॥లో స్విమ్స్ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారని, ఆయన చొరవతోనే స్విమ్స్ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని, స్విమ్స్‌కు వచ్చే పేషంట్ల కోసం అత్యాధునిక వైద్య సౌకర్యాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృఢ నిశ్చయంతో వున్నారని, పేద పేషంట్ల కోసం 2001వ సం॥ అక్టోబరు 1వ తేదిన శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన పథకానికి రూపకల్పన చేశారని, ప్రాణదాన పథకానికి దాతలు ద్వారా విరాళాలతో ఇప్పటి వరకు స్విమ్స్ నందు 30 వేల మంది రోగులు వైద్య చికిత్సలు పొందారని, దీనికి దాదాపు 150 కోట్ల రూపాయలు దాతలు ఇచ్చారని తెలిపారు. అలాగే దాతల ద్వారా స్విమ్స్ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకంతో పెట్ సిటి, గామా కెమెరా, లీనియర్ యాక్సిలరేటర్ వంటి అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో వున్నాయని తెలియజేశారు. టిటిడి ప్రాణదానం మరియు శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకాల ద్వారా దాతలు అందించే విరాళాలతో స్విమ్స్ హాస్పిటల్‌ను మరిన్ని అత్యాధునిక వైద్య సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని తెలిపారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా॥ శివశంకర్ మాట్లాడుతూ.... స్వర్గీయ నందమూరి తారకరామారావు తన నటనాజీవితమే కాకుండా, సామాజిక సేవలో భాగంగా ఎంతో కృషి చేసి, స్విమ్స్ హాస్పిటల్‌ను ప్రారంభించారని తద్వారా ఇప్పటి వరకు రాయలసీమ జిల్లాల్లోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది నిరుపేద పేషంట్లకు ప్రాణప్రదాయినిగా స్విమ్స్ నిలిచిందని కొనియాడారు. ఈ సందర్భంగా స్విమ్స్ నందు ప్రాణదానం పథకం ద్వారా లబ్ధి పొందిన తిరుపతి జిల్లా పాకాలకు చెందిన చిన్నబ్బ, నెల్లూరు జిల్లా ఏపగుంటకు చెందిన శ్రీనివాసులు, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురానికి చెందిన ప్రమీళ కుమారుడు తదితరులు శ్రీ నందమూరి తారక రామారావు గారికి, మరియు స్విమ్స్ వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్విమ్స్ హాస్పిటల్ లో చేపట్టిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు

సంబంధించిన ఫ్లెక్సీల ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్విమ్స్ రిజిస్ట్రార్ డా॥ అపర్ణ ఆర్ బిట్లా , మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్, ఆర్.ఎం.ఓ.లు డా॥ కోటిరెడ్డి, డా॥ సతీష్, శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా॥ నాగరాజ్, డిప్యూటి డైరెక్టర్ ఎస్టాబ్లిష్‌మెంట్ డా॥ ఆదిక్రిష్ణయ్య, సిఎఓ దేవరకొండ గోపి, డిప్యూటీ రిజిస్ట్రార్ డా॥ యర్రమ రెడ్డి, ఎ.డి. (పి.ఆర్) రాజశేఖర్, జనరల్‌మేనేజర్ రవీంద్ర, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి సునీత, ఎం.ఎస్.డబ్ల్యూ ప్రసాద్, స్విమ్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వి.బాబు సురేష్, పసల రామ్మూర్తి, కె.భూపాల్,మురళీక్రిష్ణ, బెనర్జీ, శివయ్య, గంగాధరం ఇతర నాయకులు మరియు వివిధ విభాగాధిపతులు, వైద్యులు, సిబ్బంది, సెక్యూరిటీ, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్...

మైనారిటీల సంక్షేమానికి గత జగన్ ప్రభుత్వం కృషి...

బక్రీద్ సంధర్భంగా రాయచోటి ఈద్గాలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో ముస్లిం సోదరులతో కలసి పాల్గొన్న వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి., వైయస్సార్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్

అన్నమయ్య బ్యూరో మనసులో మాట మే 28 త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

బక్రీద్ పురస్కరించుకుని రాయచోటి పట్టణంలోని ఈద్గా లో గురువారం జరిగిన సామూహిక ప్రార్థనల్లో ముస్లిం సోదరులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. సామూహిక ప్రార్థనలుకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి మైనారిటీ సోదరులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గం

ఎల్లవేళలా మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా, ఆనందోత్సాహాలమధ్య జరుపుకుంటుండడం ఆనంద దాయకంగా ఉందన్నారు. మైనారిటీల సంక్షేమానికి గత జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ అందాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహకరించి, కృషి చేసిన మున్సిపల్ శాఖ, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు

సామూహిక ప్రార్థనల అనంతరం శ్రీకాంత్ రెడ్డి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ, కరచాలనం చేస్తూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈద్గా అభివృద్ధిలో మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయమంటూ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పేర్కొన్నారు. ఈద్గా ప్రహరీ గోడ, వజూఖానా నిర్మాణాలు, పెయింటింగ్స్ తదితర అభివృద్ధి పనులలో ఎంపి మిథున్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్

రెడ్డి ల కృషి ఎనలేనిదంటూ ప్రశంసించారు. పట్టణంలోని సయ్యద్ యూసుఫ్ షా ఖాద్రీ (బండ్లపెంట దర్గా)లో శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్గా గురువుల ఆశీర్వాదాలు పొందారు.

వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ నివాసంలో జరిగిన తేనీటి విందులో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా,మాజీ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్,సీనియర్ నాయకులు జమాల్ ఖాన్,జాకీర్,జిన్నా షరీఫ్,ఎస్ పి ఎస్ రిజ్వాన్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శులు షబ్బీర్, జాఫర్ అలీ ఖాన్, నాయకులు సాదక్ అలీ, అన్నా సలీం, అల్తాఫ్, ఫయాజ్ అహమ్మద్, ఇర్ఫాన్,మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి రియాజుర్ రెహమాన్,నవరంగ్ నిస్సార్, జనతా బషీర్, ఖలీల్, కొత్తపల్లె ఇంతియాజ్,హుసేన్, తాజ్, మాజీ కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ,సున్నా, రైతుమిత్ర ఖాదర్ బాషా, బేపారి జబీఉల్లా, బేపారి అసద్ తదితరులు పాల్గొన్నారు.

మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, బూతునాడు

- టీడీపీని చెప్పుల పార్టీ, వెన్నుపోటు పార్టీ, దొంగల పార్టీ
- తల్లి, చెల్లి, గొడ్డలి అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- తెలుగుదేశంపై మాజీమంత్రి రోజా ఘాటు విమర్శలు

తిరుపతి,మే28 తెలుగుదేశం పార్టీ, మహానాడుపై మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు .. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆమె.. టీడీపీ, సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.. టీడీపీ నిర్వహిస్తున్న మహానాడును లక్ష్యంగా చేసుకుని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఒక 'బోగస్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించిన రోజా, ఆ పార్టీకి కోటి మంది సభ్యులు ఉన్నారని చెప్పుకుంటున్నప్పటికీ మహానాడును చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఉత్సాహం కనిపించడం లేదన్నారు. మహానాడు అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అందుకే రికార్డ్ డ్యాన్సులు వేసి పార్టీ క్యాడర్‌ను కూర్చోబెడుతున్నారని అంటూ ఎద్దేవా చేశారు. మహానాడును ఉద్దేశించి 'ఇది మహానాడు కాదు.. దగానాడు, మాయానాడు, భూతునాడు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ హామీల గురించి ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పకుండా తల్లి, చెల్లి, గొడ్డలి అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇక, చంద్రబాబు.. హెరిటేజ్ ఆస్తుల్లో తన తల్లి, చెల్లికి ఎంత ఆస్తులు ఇచ్చారో చెప్పగలరా అని రోజా ప్రశ్నించారు. వాళ్లు ఎక్కడ ఉన్నారో కూడా ప్రజలకు తెలియదు. తల్లికి, చెల్లికి సహాయం చేసినట్టు ఒక్క ఫోటో అయినా చూపించగలరా అని విమర్శించారు. ఈ దేశంలో జగన్ తన చెల్లికి ఇచ్చినంత ఆస్తులు మరెవ్వరూ ఇవ్వలేదని రోజా వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసుపై కూడా రోజా స్పందించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వివేకా హత్య జరిగిందని గుర్తుచేస్తూ, అప్పట్లో నిందితులను ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. వివేకా కేసులో నిందితుడైన దస్తగిరికి టీడీపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు. చంద్రబాబు కేసులు వాదించే లాయరే ప్రస్తుతం దస్తగిరికి లాయర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. టీడీపీని చెప్పుల పార్టీ, వెన్నుపోటు పార్టీ, దొంగల పార్టీ అంటూ రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించారని, వెన్నుపోటు పొడిచారని, ఆయన పార్టీని దొంగతనంగా లాక్కున్నారని ఆరోపించారు. పెద్ద ఎన్టీఆర్‌కు చంద్రబాబు ఎప్రశ్నించారు. అలాగే పవన్ కల్యాణ్ తల్లిని తిట్టించింది కూడా లోకేష్ కాదా అని ప్రశ్నించారు. మరోవైపు.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామని లోకేష్ చెబుతున్నారని, అయితే అది కేవలం డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమేనని రోజా విమర్శించారు. టీడీపీకి నిజంగా దమ్ముంటే మహానాడులో 33 శాతం మహిళా రిజర్వేషన్‌పై తీర్మానం చేయాలి. బీజేపీ మహిళా బిల్లును అమలు చేయకపోతే ప్రభుత్వాన్ని కూలదోస్తామని చెప్పగలరా?' అని ఆమె సవాల్ విసిరారు. జగన్ ఇప్పటికే 2023 అసెంబ్లీలో మహిళా బిల్లుపై తీర్మానం చేశారని, స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఎప్పుడో ప్రకటించారని రోజా తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి టీడీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని రోజా ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ ధరలను చంద్రబాబు అడ్డదిడ్డంగా పెంచుతున్నారని విమర్శించారు. పేదలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చెప్పే చంద్రబాబు, తన కుటుంబంలో మాత్రం ఒక్కో పిల్లవాడినే కనారని ఎద్దేవా చేశారు. లోకేష్‌పై కూడా రోజా తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, 'జూమ్ మీటింగ్‌లో కొడాలి నాని, వల్లభనేని వంశీ వస్తే భయపడి పారిపోయిన వ్యక్తి లోకేష్' అని విమర్శించారు. అలాగే జగన్ పీఏ కేఎన్ఆర్‌ను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ, వైసీపీ నేతలపై కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయని రోజా మండిపడ్డారు.

పెట్రో ధరలతో సామాన్యులపై భారం

రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి లెఫ్ట్ సిద్ధం
జూన్1 నుంచి 7 వరకు ప్రజాచైతన్య కార్యక్రమం

విజయవాడ,మే28 క్రమంగా పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్, సీఎన్‌జీ ధరలు.. సామాన్యులకు భారంగా మారుతున్నాయి.. దీనితో అన్ని వస్తువులపై వీటి ప్రభావం పడుతోంది.. విజయవాడలో వామపక్ష పార్టీలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టాయి. సామాన్య ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ పలు దశల్లో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. లెఫ్ట్ పార్టీల ప్రెస్ మీట్‌లో మీడియాతో మాట్లాడిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు.. రోజురోజుకీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతుం డటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న అధిక పన్నుల వల్లే ఇంధన ధరలు భారీగా పెరుగుతున్నాయని విమర్శించార
ం. సిఎం చంద్రబాబు నాయుడు రోజూ పెట్టుబడులు, కంపెనీలు, ఉద్యోగాల పేరుతో ప్రకటనలు చేస్తూ హడావిడి చేస్తున్నారని, కానీ ధరల పెరుగుదల వల్ల ఎంత మంది ఉపాధి కోల్పోయారో లెక్కలు చెప్పాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ధరలు తగ్గించకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకు పొదుపు చర్యల పేరుతో ప్రభుత్వం ప్రచారం చేస్తోందని ఆరోపించారు. పొదుపు చర్యలను ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబులే పాటించడం లేదని వ్యాఖ్యానించారు.

ఎన్టీఆర్ జయంతి వేడుకలు

విజయవాడ,మే28 మాజీ సీఎం నందమూరి తారక రామారావు 103వ జయంతిని గొల్లపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని నివాళులు అర్పించారు. ఎన్టీఆర్‌కు పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడారు. ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసి రాజకీయ రంగంలో ధ్రువతారగా వెలిగారని ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ 'ఆత్మగౌరవాన్ని' పరిచయం చేసిన ధీరుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కేవలం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడని ఉద్ఘాటించారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయకత్వంలో పార్టీని కాపాడి.. 44 ఏళ్లుగా బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని దేవినేని ఉమ వ్యాఖ్యానించారు. 1994లో ఎన్టీఆర్ నాయకత్వంలో టీడీపీ ఘన విజయం సాధించడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 'మీకోసం వస్తున్నా' పాదయాత్రతో చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లి 2014లో టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చారని ప్రస్తావించారు. అసత్య ప్రచారాలతో వచ్చిన వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. గుడివాడ వైసీపీ నేతలు ఇప్పటికీ అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మహిళలను అవమానించిన, దుర్భాషలాడిన వైసీపీ నేతలకు ప్రజలే గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. సీఎం చంద్రబాబు,

మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి.. 23 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తోందని దేవినేని ఉమ తెలిపారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదాన్ని, చంద్రబాబు ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతికి చాటారని వెల్లడించారు. యువగళం ద్వారా లోకేశ్ మూడోతరం నాయకత్వాన్ని నిరూపించుకుని పార్టీని విజయపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. నందమూరి బాలకృష్ణ హిందూపురంలో అభివృద్ధి పనులు, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా మరిన్ని సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. నారా భువనేశ్వరి ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, ఆరోగ్యం, బ్లడ్ బ్యాంక్, సంజీవని వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సమన్వయంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి
యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు
మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్

అమరావతి,మే 28: మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండోరోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు.

తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు.ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు.